



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 190 | ది. 2-10-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 190 | Date : 2-10-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


# ఏపీలో ప్రతీ నెలా పెన్షన్ పండుగే

- పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చాం
- తుగ్లక్ పాలన పోయింది-ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది
- నవంబర్ 4వ తేదీన ఆటో డ్రైవర్ సేవలో పథకానికి శ్రీకారం చుడతాం
- కరెంటు చార్జీలు పెంచం-చార్జీలు తగ్గించే దిశగా చర్యలు చేపడతాం
- ప్రపంచస్థాయి కంపెనీలకు కేంద్రంగా విశాఖను తయారుచేస్తాం
- రూ. 2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- విజయనగరం జిల్లా దత్తి ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు

**పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం**



**గజపతినగరం, దత్తి,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** ఒకటో తేదీన పింఛన్ల పంపిణీతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పండుగను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయనగరం జిల్లా గజపతి నియోజకవర్గం దత్తి గ్రామంలో సీఎం పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్లు అందించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొంతూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు పండుగ చేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉండేదని ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ప్రతి నెలా పండుగ వస్తోందని సీఎం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత నేటితో కలిపి 16 నెలల్లో రూ.48,019 కోట్లు పింఛన్లపై ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం మనదే. రాష్ట్రవ్యాప్తంగా 50,765 మందికి రూ.2,745 కోట్లు పింఛన్లు కింద పంపిణీ చేస్తున్నాం. వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకువెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నాం. ఈ నెలలో కొత్తగా 10,578 మందికి రూ.4.23 కోట్లు వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలు పెన్షన్ తీసుకోని 1,34,023 మందికి రూ.108 కోట్లు, 3 నెలలుగా పింఛన్లు తీసుకోని 11,545 మందికి రూ.14 కోట్లు విడుదల చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

**పేదలకు న్యాయం చేయడమే ధ్యేయం..** గత ప్రభుత్వంలో ఒకటి రెండు నెలలు పింఛను తీసుకోకపోతే కట్ చేసేవాళ్లని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేయాలనే ఏకైక ధ్యేయంతో రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడో నెల ఇస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. లబ్ధిదారులు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పింఛను అందిస్తున్నాం. ఒక్క విజయనగరం జిల్లాలోనే ప్రతీ నెలా 2,75,682 మందికి రూ.117 కోట్లు పింఛన్లు రూపంలో ఇస్తున్నాం. గజపతినగరం నియోజకవర్గంలో 39,641 మందికి రూ.17 కోట్లు అందిస్తున్నాం. దత్తి గ్రామంలో 706 మందికి నెలకు రూ.29 లక్షలు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నాం. ఎన్టీఆర్ 1985లో రూ. 30తో పింఛను పథకాన్ని ప్రారంభించారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయినప్పుడు దాన్ని రూ. 75 చేశాను. 2014లో రూ. 1000 , ఆపై 2000 వేలకు పెంచానని ముఖ్యమంత్రి అన్నారు.


**దేశంలో అధిక పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీనే..** మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి అన్నారు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. మానవత్వంలో ఆలోచిస్తున్నాం. రూ.4,000 నుంచి రూ.15,000 వరకు పెన్షన్లు ఇస్తున్నాం. పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి నెలా ఒక జిల్లాకు వచ్చి స్వయంగా పింఛను పంపిణీ చేస్తున్నాను. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రం కూడా పెన్షన్ల కోసం ఏడాదికి ఖర్చు చేస్తుంది కేవలం రూ.5,160 కోట్లుమాత్రమే. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు ఇస్తుంటే మన రాష్ట్రంలో ఏడాదికి రూ.32,143 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నెలనెలా పెన్షన్ తీసుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలు ఉన్నారు. ఇప్పటి వరకు పింఛన్ల కోసం 16 నెలల్లో ఖర్చు చేసిన రూ.48,019 కోట్లలో రూ.28,331 కోట్లు మహిళలకు ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు.












## సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ర్యాలీ సక్సెస్



**విస్సన్నపేట,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ర్యాలీలో వ్యవసాయ శాఖ అధికారులు కూటమి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడి శశికళ ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించి సూపర్ గిఫ్ట్ ఇచ్చినందుకు రైతాంగానికి మంచి సేవింగ్స్ ఇచ్చినట్లు అయిందన్నారు. వ్యవసాయ పనిముట్లపై భారీ రాయితీలు ఇచ్చారని ఆమె చెప్పారు.

## పెనుమల్లిలో దుర్గామాత ఉత్సవాలు



**పెడన,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** పెడన మండలం పెనుమల్లి గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత పూజలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గ్రామంలోని హై స్కూల్ వద్ద ఉన్న రామాలయంలో నిర్వాహకులు ఈ ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నారు. ఇక్కడ జరుగుతున్న పూజల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. ఈనెల మూడో తేదీన భారీ ఎత్తున అన్న సమారాధన ఏర్పాటు చేశారు. అలాగే నాలుగవ తేదీన అమ్మవారిని గ్రామంలో ఊరిగించు నున్నారు. కమిటీ చైర్మన్ అంకెం వీర వెంకటేశ్వరరావు తో పాటు ప్రతినిధులు బొట్ల వరప్రసాద్ నిమ్మలూరి మల్లేశ్వరరావు మురాల సాంబశివరావు కాగిత శ్రీనివాసరావు కాగిత వెంకటేశ్వరరావు ఎరవరపు దుర్గాప్రసాద్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. చివరి రోజు ఊరేగింపును భక్తులు విజయవంతం చేయాలని అంకెం వెంకటేశ్వరరావు కోరారు.

## గూడూరు ఎంపిడీవో గా శైలజ కుమారి



**పెడన,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారినిగా పి శైలజా కుమారిని నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈవో కన్నమ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు ఈ నేపద్యంలో బుధవారం శైలజా కుమారి గూడూరు ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. శైలజ కుమారి బంటుమిల్లి పిఓపిఆర్డిగా పనిచేస్తూ పదోన్నతిపై ఎంపీడీవో గా గూడూరు రావడం విశేషం

## జిమ్ సెంటర్ ప్రారంభించిన - ఎమ్మెల్యే కె ఎస్ ఆర్



**విస్సన్నపేట,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు జిమ్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విస్సన్నపేట మండల పరిసర ప్రాంతవాసులకు ఫిట్నెస్ జిమ్ సెంటర్ ఒక ఆరోగ్యకరమైన శుభవార్త అని అన్నారు. జిమ్ సెంటర్ యజమాని మధు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు వెళ్లే వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అధిక బరువు ఉన్నవారు తగ్గేందుకు సన్నగా ఉన్నవారు లావుగా అయ్యేందుకు సిక్స్ ప్యాక్ ఏరోబిక్ జుంబా బాడీ బిల్డింగ్ తదితర అవకాశాలకు వేదిక అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు పాల్గొన్నారు

## విజయదశమి శుభాకాంక్షలు



**తిరువూరు,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణం తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు జగన్మాత సృష్టికర్త అమ్మలగన్న అమ్మ ముల్లోకాలనుపాలించే తల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చ కొంగు బంగారమై బెజవాడలో కొలువైయున్న దుర్గమ్మ తల్లి చల్లనిచూపుల కల్పవల్లి దృష్టిల పాలిట సింహ స్వప్నం భక్తుల పాలిట వరాలు ఇచ్చేతల్లి ఆ జగన్మాత ఆశీస్సులు ఎల్లవేళలా ప్రతి ఒక్కరి కుటుంబం పై మెండుగా ఉండాలని అమ్మను ప్రార్థిస్తూ జయ కృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు గారు ఎండి జనరల్ ఫిజీషియన్ తిరువూరు

## వృద్ధులు ఇంటికి భారం కాదు, వృద్ధుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ యం. నవీన్**



**గన్నవరం,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ వృద్ధుల దినోత్స వాన్ని పురస్కరించుకుని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మచిలీపట్నం లో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిరాదరణకు గురైన వృద్ధుల సంరక్షణే ధ్యేయంగా 10 సంవత్సరాల నుండి విశేష సేవలందిస్తున్న బీ కే ఆర్ వృద్ధాశ్రమం చైర్మన్ కానూరి శేషు మాధవి ని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించి జ్ఞాపికను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను ఆదరించడం, సంరక్షించడం, సేవలందించడం లో బీ కే ఆర్ వృద్ధాశ్రమం అందరికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ ఆశ్రమం ఎంతో మంది అనాథ వృద్ధులకు అండగా నిలిచిందని, ఇంత ఉత్తమ సేవలు అందిస్తున్న శేషు మాధవిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శేషు మాధవి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై, ఎంతో మంది వృద్ధులు అనాధలుగా మారుతున్నారని, అలాంటి వారి సంరక్షణ కోసమే ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అకుంఠిత దీక్షతో ఆశ్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి శ్రీదేవి , జిల్లా వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కామరాజు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

# జిఎస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయం

● జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు. ● డబుల్ ఇంజన్ సర్కార్ తో.. డబల్ బెనిఫిట్స్ ● అక్టోబర్ 19 వరకు ప్రజలకు, వ్యాపారులకు అవగాహన ● జిఎస్టి 2.0 తో రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్ల ఆదా ● మేడిన్ ఇండియా నినాదం మన లక్ష్యం కావాలి ● సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీలో మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** జీఎస్టీ సంస్కరణలు ద్వారా పేద, మధ్యతరగతి వారితోపాటు అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడటంతో పాటు ఆదాయం రెట్టింపు అవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుంది అన్నారు. నాలుగు స్లాబులుగా ఉండే జిఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించింది అన్నారు. నిత్యవసర వస్తువులు,మందులపై జీరో శాతం జిఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు. రైతులకు మేలు చేసే పరికరాలపై 8 నుంచి 5 శాతానికి తగ్గించారన్నారు. సులభతరమైన జీఎస్టీ వ్యాపారులకు అమ్మకాల పెరుగుదల, వ్యవసాయ యంత్రాలపై ఉన్న 12 శాతం ఉన్న జీఎస్టీ ను 5 శాతానికి తగ్గించడం, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ డబల్ బెనిఫిట్స్ కల్పించిందన్నారు. ఎం ఎస్ ఎం లపై ఉన్న 28 శాతాన్ని 12 శాతానికి తగ్గించి మేలు చేశారన్నారు. చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా రంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించారన్నారు. మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని, దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్లు మేర ప్రయోజనం చేకూరనుందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 60 వేల సమావేశాలు నిర్వహించి, 1.60 కోట్ల కుటుంబాలను కలిసి జీఎస్టీ ప్రయోజనాలు వివరించేలా కార్యాచరణ ప్రభుత్వం రూపొందించింది అన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్ కె పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, నియోజకవర్గం మండలాల అధ్యక్షులు ఉండవిల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, చావ్వకుల నారాయణ మూర్తి, కూటమి నాయకులు గరికపాటి సూర్య నారాయణ, సలాది రమేష్, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, నారాపురెడ్డి బలరాం, శంకర్,పలివెల ప్రకాష్, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, విజయలక్ష్మి, పెద్ద ఎత్తున కూటమి పార్టీ నాయకులు, డీసీ లు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసాతో పేదల బతుకులకు ఆసరా

● దేశంలో అత్యధిక పింఛన్లు ఇచ్చేది కూటమి ప్రభుత్వం ఒక్కటే ● అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విష ప్రచారం ● పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్



**రామచంద్రపురం/ ద్రాక్షారామ,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని ద్రాక్షారామం, అన్నయ పేట, రామచంద్రపురంలోని 14, పలు వార్డుల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం పథకం, అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం,గడి గోవిందు, కూటమి పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తగ్గిన జిఎస్టి తో దిగిరానున్న నిత్యవసర వస్తువుల ధరలు

● అందుబాటులోకి రానున్న వ్యవసాయ పరికరాలు ● పెనుమల్లిలో ఎమ్మెల్యే కాగిత ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ





**పెడన,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సంస్కరణలతో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయాని తద్వారా పేద మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణల ద్వారా రైతులకు ప్రజలకు ఒరిగే ప్రయోజనాలను వివరించేందుకు పెడన మండలం పెనుమల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ స్థానిక ఎన్ డి ఎ కూటమి పార్టీల నేతలు అధికారులతో కలిసి గ్రామంలో దుకాణలకు గృహలకు వెళ్లి వ్యాపారులకు రైతులకు ప్రజలకు జి ఎస్ టి వల్ల చేకూరే ప్రయోజనాలను స్లాబ్స్ వస్తువుల రేట్ల పై పొందే ఆదాను కరపత్రాలను అందజేస్తూ వివరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూజి ఎస్ టి ను తగ్గించటం ద్వారా సామాన్యులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఒకపక్క సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ నేడు మరొక పక్క సూపర్ జిఎస్టి సంస్కరణలను తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈసందర్బంగా తొలుతు గ్రామంలో లబ్దిదారులకుపెన్షన్ లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ మండల తెలుగు యువత అధ్యక్షుడు కట్టా సతీష్ ఆయా గ్రామాల సొసైటీ అధ్యక్షులు ఊసా వెంకయ్య కాగిత నాగేశ్వరరావు యరగని నాగరాజు కట్టా నాగరాజు మోటేపల్లి సురేష్ నీటి సంఘం అధ్యక్షులు ఆత్మూరి వెంకటేశ్వరావు అనగాని అంకాలరావు యరగని వీరరాఘవులు కన్నెపోటి సాయికిరణ్ క్రోవి అంజిబాబు పంద్రాజు లక్ష్మణరావు టీడీపీ జనసేన నాయకులు గరికపాటి వీరవేంకటరావు( చిన్నా )ఊసా జ్వాలా బాబు అంకెంవీర వెంకటేశ్వరరావు సమ్మెట రాంబాబు గాజుల భార్గవ్ చింతల వెంకటరత్నం అంకెమ్ పైడేశ్వరరావు శొంఠి రాము మురాల ఫణి కాగిత రవిగంధం గోపాల కృష్ణ ఎంపీడీవో అరుణ మండల ఏవో జెన్నీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి ఆర్ బి రిపోర్ట్ తో వెలుగులోకి వచ్చిన వాస్తవాలు ఇప్పటికైనా నిజం చెప్పు పవన్

● ఎన్నికల్లో లబ్ది కోసమే ఆనాడు అసత్యాల ప్రచారం.. ● పవన్ కు వంతపాడిన చంద్రబాబు.. ● వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి



**కాకినాడ,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి.. ఈ మేరకు ఆమె పత్రికా ప్రకటన విడుదల చేసారు. గత ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 30 వేల మందికి పైగా యువతులు మిస్ అయ్యారంటూ పవన్ కళ్యాణ్ అసత్యాలను ఎన్నికల అస్త్రంగా వినియోగించుకున్నారని మండిపడ్డారు.. తాజాగా నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్.సి.ఆర్.బి) విడుదల చేసిన 2023 వార్షిక నివేదికను పరిశీలిస్తే ఆనాడు పవన్ కళ్యాణ్ చేసినవన్నీ నిరాధార ఆరోపణలే అంటూ కొట్టిపడేసారు.. ఎన్నికల్లో గెలిచేందుకు ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా పవన్ కళ్యాణ్ అని ప్రశ్నించారు. 2023లో ఆనాటి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జాతీయ స్థాయిలో జరిగిన నేరాలతో పోలిస్తే రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గినట్టు ఎన్ సి ఆర్ బి నివేదిక స్పష్టం చేస్తుందని వివరించారు.. మిస్సింగ్ కేసుల విషయంలో పోలీస్ శాఖకు అందిన ఫిర్యాదులో 91.6 శాతం ఎఫ్ ఐ ఆర్, ఛార్జ్ షీట్లు దాఖలు చేసి దేశంలో ఏపిలో మూడవ స్థానంలో నిలబెట్టిన ఘనత వైఎస్ జగన్ కు దక్కిందని గుర్తు చేసారు నాగమణి.. మిస్ అయిన యువతుల వ్యవహారంలో 86శాతం మందిని గుర్తించి వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన విషయం ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ గ్రహించాలన్నారు.. జాతీయ స్థాయిలో గుర్తించిన బాధితుల శాతం 54 మాత్రమే ఉందని తెలిపారు.. లేని లిక్కర్ కేసులో రాజంపేట ఎంపి మిథున్ రెడ్డిని అరెస్టు చేసి కక్ష రాజకీయాలకు చంద్రబాబు సర్కార్ తెరలేపిందన్నారు.. నిజాన్ని దాచిపెట్టడం ఎవరి వల్లా కాదని మిథున్ రెడ్డి బెయిల్ రుజువు చేసిందని అన్నారు.. రాష్ట్ర ప్రయోజనాలకు కాపాడి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తారని అధికారాన్ని కట్టబెడితే కక్ష రాజకీయాలకు పాల్పడటం చంద్రబాబు మానుకోవాలని హితువు పలికారు.. ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన నీటి వాటాల విషయంలో చంద్రబాబు ఉదాసీన వైఖరితో కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచిందని అన్నారు.. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన వ్యవహారమే తాజాగా మరోసారి కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ మరో ఐదు మీటర్ల మేర ఎత్తు పెంచుతుందని తెలిపారు.. అప్పుడు ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఇలా జరగడం ప్రజలకు గమనించాలన్నారు.. కేంద్రంతో భాగస్వామి గా చంద్రబాబు ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే ప్రక్రియను అడ్డుకోకపోతే శ్రీశైలం, నాగార్జున సాగర్ ఆయకట్టులో ఉన్న పంట భూములు బీడువారుతాయని జమ్మలమడక నాగమణి తెలిపారు..

## అలరించిన చిన్నారుల 'దుర్గమ్మ' నృత్య ప్రదర్శనలు







**విశాఖపట్నం,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా జరుగుతున్నాయి. విశాఖపట్నం మహానగరం గాజువాకలో అతిపెద్ద సెలెస్ట్ అపార్ట్మెంట్ లో వందలాది మంది నివాసితుల మధ్య దుర్గమ్మ ప్రాశస్త్యాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపేలా చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ప్రధానంగా మహిషాసుర మర్ధని, దుర్గమ్మ దశావతారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్వదినాల్లో ఇలాంటి నృత్య రూపకాలు వాడవాడలా ప్రదర్శితమయ్యేలా పెద్దలు శ్రద్ధ వహిస్తే బాగుంటుంది. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు నిర్వాహకులను, చిన్నారులను అభినందించారు.

## పద్మశాలి వీధి దుర్గమ్మ తల్లికి పదివేల 116 రూపాయలు అందజేత



**విస్సన్నపేట,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మూడు నాలుగు వార్డుల పద్మశాలి వీధిలో అన్న సమారాధన కార్యక్రమానికి లలిత సూపర్ బజార్ పార్ట్నర్ రామకృష్ణ పదివేల 116 రూపాయలు వితరణగా అందించారు. పద్మశాలి సామాజిక వర్గ కుల బాంధవులు భావన ఋషి దేవాలయం ఏరియాలో ముగ్గురు అమ్మల మూలపుటమ్మ ఆదిపరాశక్తి మహాకాళి శ్రీ కనకదుర్గమ్మ మండప శరన్నవరాత్రుల ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా అన్న సమారాధన కార్యక్రమానికి లలిత రామకృష్ణ అందించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

## మహిషాసుర మర్ధినీదేవి గా దర్శనమిచ్చిన గంగానమ్మ



**కోడూరు,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 10వ రోజు బుధవారం కోడూరు గ్రామంలో కొలువైయున్న శ్రీ గంగానమ్మ అమ్మవారు మహిషా సుర మర్ధినీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారిని దర్శించేందుకు వేకువ జాము నుంచే భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. ఆలయ అర్చకులు ప్రత్యేకంగా ఆయుధ పూజలు నిర్వహించారు. అత్యంత శక్తి వంతమైన ఈ రూపంలో అమ్మవారిని దర్శించుకోవటం వలన ఈతి బాధలు తొలుగుతాయని భక్తులు నమ్మిక తో అమ్మవారిని పూజించారు.

## మహిషా సుర మర్ధిని అవతారం లో దర్శనం ఇచ్చిన దుర్గా దేవి...



**పెనుగంచిప్రోలు, అక్టోబరు 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు పడమర బజారు డౌన్ సెంటర్ లో శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు మండపం వద్ద బుధవారం మహిషాసురమర్ధిని అవతారంలో దర్శనమిస్తున్న దుర్గాదేవి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి క్లబ్ వనితలు అమ్మవారి మండపంలోశ్రీ లలితా సహస్ర నామ పారాయణం ను వాసవి క్లబ్ మహిళలు పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో మండలం సమైఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి పాల్గొన్నారు.

## విజయవాడ పత్రికా సమాచార కార్యాలయ డైరెక్టర్గా జి సురేష్ కుమార్



**విజయవాడ,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** విజయవాడలోని పత్రికా సమాచార కార్యాలయ డైరెక్టర్గా జి సురేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాకు(పిఆర్జిఐ) డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్గా కూడా వారు అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) సీనియర్ అధికారి అయిన సురేష్ కుమార్ పిఐబిలో బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఐదు సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ హోదాలలో విధులు నిర్వర్తించారు. గతంలో విజయవాడలోని దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తల విభాగ అధిపతిగా, హైదరాబాద్ డిపిఆర్ డిఫెన్స్ ప్రజా సంబంధాల అధికారిగా, ఢిల్లీ ఇ.ఎమ్. ఎమ్.సి. లో సహాయ సంచాలకులుగా పనిచేశారు. రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రచార కార్యకలాపాలు, మరియు డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్గా ప్రింట్ మీడియా సంస్థలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను తన కొత్త హోదాలో సమన్వయం చేస్తానని శ్రీ సురేష్ కుమార్ తెలియజేశారు.

## జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో దసరా సందర్భంగా ఆయుధ, వాహన పూజలు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1, (వార్తాప్రభ) :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఘనంగా అయ్యుధ పూజ, వాహన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ వి. నర్సింహా రావు, ఎస్సైలు సందీప్, నాయక్ లతో పాటు ఏఎస్సై కిష్టయ్య ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అంతా పాల్గొన్నారు. పురోహితునిగా శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ శాఖకు సేవా చిహ్నాలైన వాహనాలు, పనిముట్లు, ఆయుధాలకు పూజలు చేయడం ద్వారా లిశ్రేయస్సు, విజయాలు, భద్రత కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సీఐ వి. నర్సింహా రావు మాట్లాడుతూ "ప్రజా రక్షణ కోసం వాడే వాహనాలు, సామాగ్రి కూడా దైవస్వరూపంగా భావిస్తూ... దసరా సందర్భంగా వాటిని పూజించడం ఒక శుభసూచకం" అని పేర్కొన్నారు. అందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాగారం మున్సిపాలిటీలోని పలు కాలనీలలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు, మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,





**కీసర, నాగారం, అక్టోబర్ 01:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీలోని పలు కాలనీలలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వాదం పొందిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు, మరియు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పంగ హరిబాబు, సుమిత్ర సురేష్, గోధుమ కుంట మాజీ ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నం రాజ్, సతీష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు బండారి శ్రీకాంత్ యాదవ్, కొత్త గోపాల్ రెడ్డి, చీర శేఖర్, మద్ది రెడ్డి రాజి రెడ్డి, భాస్కర్ నాయుడు, మామిడాల సతీష్, అమ్మవారి భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయ దశమి

### ప్రజలందరికీ విజయ దశమి దసరా శుభాకాంక్షలు - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్: అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయదశమి పురస్కరించుకుని డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్.ప్రియాంక, ఆర్ అండ్ బి ఈఎన్సి లు మోహన్ నాయక్, జయ భారతి, సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బి.వి రావు, లింగారెడ్డి, కిషన్ రావు, పలువురు ఆర్ అండ్ బి అధికారులు, రాష్ట్ర సచివాలయ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ పలువురు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.."విజయ దశమి శుభ సందర్భంగా ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖల అధికారులు, ఉద్యోగులు, తెలంగాణ ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. చెడుపై..మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటాం. ప్రజా ప్రభుత్వంలో ఆ దుర్గామాత ఆశీర్వాదాలతో ప్రతి ఇంట్లో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మ వారిని ప్రార్థిస్తున్నాను." అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. అంతకు ముందు మినిస్టర్స్ క్వార్టర్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో వాహన, ఆయుధ పూజ నిర్వహించారు. మంత్రి స్టాఫ్, గన్ మెన్ లు, పోలీస్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఘనంగా సంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 1 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ, దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సద్దుల బతుకమ్మ ను నిర్వహించుకున్నారు. శిల్పారామం మరియు సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారి సంయుక్త నిర్వహణలో "లోక్ కళా యాత్ర" జానపద నృత్యోత్సవం ఎంతగానో అలరించింది. తెలంగాణ కోలాటం, మధ్య ప్రదేశ్ జానపద నృత్యం గుడుంబాజా, చత్తీస్గర్ధ్ జానపద నృత్యం కామరా నృత్యం, చత్తీస్గర్ధ్ గెడి నృత్యం, మహారాష్ట్ర సొంగి ముఖవాటే మాస్క్ డాన్స్ నృత్య లు ఎంతగానో అలరించాయి. అపర్ణ ధూళిపాళ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో జయము జయము, కులుకాగా నడవరో, జయ జయ దుర్గే, అలరులు కురియగా, మహేశ్వరి మహాకాళి అంశాలను ఆరుషి, యామిని, సురభి లు ప్రదర్శించి మెప్పించారు.


## శ్రీ జయ దుర్గా మైసమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 1 (వార్తాప్రభ):**హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ జయదుర్గా మైసమ్మ దేవస్థానం కాలనీ లో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో ఈఓ పాలకుర్తి సతీష్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసి పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సు లతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని పిఏసీ చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం

● కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి







**శేరిలింగంపల్లి, అక్టోబర్ 1 (వార్తాప్రభ):**హైదరాబాద్ హైటెక్స్ ఎక్సిబిషన్ సెంటర్‌లో బాలీవుడ్ కళాకారుడు మనోజ్ ముంతాషిర్ నిర్వహించిన మేరా దేశ్ పహలే–ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోదీ" ప్రదర్శించిన కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. దేశం కోసం, జన హితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నరేంద్ర మోడీ సేవలు చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోనున్నట్లు తెలిపారు. వద్నగర్‌లో సాధారణ కుటుంబంలో పుట్టి బాల్యం నుంచి, ఆర్‌ఎస్‌ఎస్‌లో ప్రాచారక్‌గా కష్టసాధనతో ఎదుగుతూ, 1992లో లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన సాహస ఘట్టం వరకు ప్రతి అంకం మన కళ్లముందు ప్రత్యక్షంగా ఆవిష్కృతమైంది. తరువాత గుజరాత్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపి, చివరికి దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో మూడు సార్లు వరుసగా ప్రజల విశ్వాసం పొందిన ప్రధానిగా ఆపరేషన్ సిందూర్, రామ్ మందిర్, ఆర్టికల్ 379 మరియు ట్రిపుల్ తలాక్ వంటి మహా ఘట్టాలతో భారత్‌ను గర్వపడేలా చేసిన మోదీ జీ జీవన గాధను ఈ సంగీత రూపకంలో అద్భుతంగా ప్రతిబింబించారు. దేశ భక్తిని రగిలించే సంగీతం, మనసును కదిలించే నటన, కట్టిపడేసే కథనం ఇవన్నీ కలసి మోదీ జీ జీవితం ఒక యుగప్రేరణగా మిగిలేలా చేశాయి. ప్రధాని మోదీ వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న అనుభవాలు, స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని పద్య కథనం, ప్రత్యక్ష సంగీతం కలగలిపి ఉద్వేగభరితంగా ప్రేక్షకులకు అందించారు. ప్రధాని జీవితంలోని విశేషాలను తెలిపే చిత్రాలను సైతం ప్రదర్శనకు ఉంచారు. హైదరాబాద్ వంటి అద్భుతమైన నగరంలో ప్రదర్శన నిర్వహించడంపై నాటక నిర్మాత మనోజ్ తెలిపారు. రెండు గంటల పాటు సాగే మేరా దేశ్ పహలే నాటకాన్ని దేశంలోని ముఖ్య నగరాలన్నింటిలో ప్రదర్శిస్తామని వివరించారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకపోతున్న మోడీ అడుగు జాడల్లో నడుస్తూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ జీవిత ప్రయాణాన్ని వర్ణిస్తూ రూపొందించిన "మేరా దేశ్ పహలే – ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోదీ" పేరిట అపురూపమైన ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్లు బండారు దత్తాత్రేయ, విద్యాసాగర్ రావు, కేంద్ర ,బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ జీ, ప్రేమేందర్ రెడ్డి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రవి కుమార్ యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సేవా పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పద్మ పురస్కార గ్రహీతలు, సినీ ప్రముఖులు, రంగారెడ్డి జిల్లా బీజేపీ పదాధికారులు, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ దసరా శుభాకాంక్షలు

### ఓటమి నుంచి రాష్ట్ర ప్రజల జీవితాలు గెలుపు దిశగా పయనించాలి - కేసీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తొమ్మిది రోజుల బతుకమ్మ సంబురాలతో పాటు, దేవీ శరన్నవరాత్రుల దుర్గమ్మ పూజల పర్వదినాలకు కొనసాగింపుగా.. విజయ దశమిగా జరుపుకునే దసరా పండుగకు తెలంగాణ ప్రజా జీవనంలో ప్రత్యేక స్థానం ఉన్నదని కేసీఆర్ అన్నారు. దసరా పండుగ సందర్భంగా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యదీక్షులను అపజయాల నుంచి విజయాల దిశగా నడిపిస్తూ, ఏనాటికైనా ధర్మానిదే అసలు విజయం అనే స్ఫూర్తిని దసరా పండుగ మనకు అందిస్తుందని కేసీఆర్ తెలిపారు. దసరా పండుగ విశిష్టతను గౌరవిస్తూ, జమ్మి చెట్టును రాష్ట్ర వృక్షంగా, పాలపిట్టను రాష్ట్ర పక్షిగా, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో బతుకమ్మతో పాటు విజయ దశమి స్ఫూర్తి ఇమిడి ఉన్నదని, అదే స్ఫూర్తితో పదేండ్ల పాలనలో ప్రజలను ప్రగతి విజయాల దిశగా నడిపించామన్నారు. ఓటమి నుంచి రాష్ట్ర ప్రజల జీవితాలు గెలుపు దిశగా పయనించాలని కేసీఆర్ ఆకాంక్షించారు. తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరుకుని, నిత్య శుభాలతో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా దీవించాలని దుర్గా మాతను కేసీఆర్ ప్రార్థించారు.

## ప్రజల సౌకర్యార్థం జుడియో షోరూం ప్రారంభోత్సవం లో ఎంపీ, ఎమ్మెల్యే

**అదిలాబాద్ అక్టోబర్ 01 (వార్తాప్రభ)** .గతంలో హైదరాబాద్ కే పరిమితమైన పెద్ద పెద్ద షోరూం లు ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంకు రావడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఎంపీ నగేష్ ,ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన జుడియో షోరూమ్ ను బుధవారం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం షో రూమ్ లోని వివిధ సామాగ్రిని పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు ,పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, పాల్గొన్నారు.



# వార్తా ప్రభ

# హైదరాబాద్

## అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్



**నిజాంపేట్, అక్టోబర్ 1, (వార్తాప్రభ) :** శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 191 ఎన్టీఆర్ నగర్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం లో బుధవారం మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ నగర్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి కమిటీ సభ్యులు, 191 ఎన్టీఆర్ నగర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, పెద్దలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## జీవనానికి శక్తి, సమతుల్యతను ఇచ్చే మార్గం దుర్గా మాత శరణు : ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని మూడు గుళ్ళు, భూమి రెడ్డి కాలనీలలో నిర్వహించిన దేవి నవరాత్రి వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జీవనానికి శక్తి, సమతుల్యతను ఇచ్చే మార్గం దుర్గా మాత శరణు అని అన్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూమి రెడ్డి కాలనీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, నర్సింహా రెడ్డి, మూడు గుళ్ళు ఆలయ అధ్యక్షులు కావడి చంద్రా రెడ్డి, సభ్యులు గోపాల్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కుంట వేణు, ఆటో బలరాం, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, నాయకులు నార్లకంటి శ్యామ్, నల్ల ప్రసాద్, నల్ల వేణు, భూపాల్ రెడ్డి, రాజు (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

## అనుభవం అనేది పుస్తకాలలో దొరకదు, వృద్ధుల సాన్నిధ్యంలోనే లభిస్తుంది : ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 132 – జీడిమెట్ల డివిజన్ ప్రసూన నగర్ లోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సీనియర్ సిటిజన్స్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అనుభవం అనేది పుస్తకాలలో దొరకదు, వృద్ధుల సాన్నిధ్యంలోనే లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాయన సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సాగర్ రెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి సిద్ధులు గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి నాగచంద్రారెడ్డి, సలహాదారులు కె. నాగేంద్రబాబు, నాయకులు రమేష్, శంకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.



**నిర్మల్, అక్టోబర్ 01 (వార్తాప్రభ)** నిర్మల్ పట్టణంలో దసరా ఉత్సవ ఏర్పాట్లను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ముందుగా బంగల్ పేట్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ ఏర్పాట్లను, దుర్గా నిమజ్జన శోభయాత్ర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్ , మేడిసెమ్మ రాజు, సత్యనారాయణ గౌడ్, తో పాటు పట్టణ అధ్యక్షులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## తెలుగు ఏంచేసింది పాపం!

### అడుసు తొక్కనేలా? కాళ్ళు కడగనేలా?

రాష్ట్రాలు విడిపోయాయి! ఎవరి దుకాణం వారు నడిపించుకుంటున్నారు! మధ్యలో తెలుగు భాష ఏం చేసింది పాపం? అటు ఉత్తరాది రాష్ట్రాలు చూడండి! అన్ని రాష్ట్రాల్లోను హిందీ భాష రాజ్యమేలుతోంది! ఇటు దక్షిణాది రాష్ట్రాలు చూడండి! కేరళలో మలయాళం, తమిళనాడులో తమిళం, కర్ణాటక లో కన్నడం గిరి గీసుకుని కూర్చున్నాయి! మరి తెలుగు భాష రెండు రాష్ట్రాల్లో వికసిస్తే తప్పేం ఉంది?సీనియర్ పాత్రికేయ దిగ్గజం కట్టా శేఖర్ రెడ్డి చెప్పినట్లు...తిలింగ, తెలింగ, తెలుంగం, తెలుంగు పదాలకు ఆణెము అంటే దేశము తోడయి తెలంగాణ అయింది. తెలుగు లేకుండా తెలంగాణ లేదు. తెలుగు పుట్టిన దేశం తెలుగుదేశం, తెలంగాణ. మన పలుకు, భాష, మాట, పాట తెలుగే. తెలంగాణలో తెలుగును, తెలుగుతల్లిని పరాయిదిగా భావించడం ఎందుకో? తెలుగు తల్లి, తెలంగాణ తల్లి వేరు కాదు. ఉద్యమకాలంనాటి భావనలు, ప్రతీకలు, అవసరాలు వేరు! అవును, ఉద్యమ అవసరాలు వేరు! ఇప్పుడేమయ్యింది? ఇప్పుడెందుకు ఇంకా లొల్లి? ప్రభుత్వంలో ఆంగ్లం, తెలుగు రెండు భాషలు కొండొకచో ఉర్దూ కొనసాగుతోంది! మాట్లాడేది తెలుగు భాష! కాకపోతే తెలంగాణ యాస! యాస ఏదైనా భాష తెలుగేగా! విషయం ఏమిటంటే... ప్రభుత్వం తెలుగు తల్లి ఫ్లై ఓవర్ పేరు రాత్రికి రాత్రి మార్చేసింది! ఆర్భాటంగా తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్ అని పేరు పెట్టింది. ఇది సచివాలయం నుంచి మొదలై మైసమ్మ టెంపుల్ వరకు అటు ఇందిరా పార్క్ వెళ్లే వాహనాలకు అనువుగా ఉంటుంది! అయితే ఈ పేరు మార్పు సంబడం ఒక్క రోజుతోనే ముగిసిపోయింది! బోర్డు మార్చారో లేదో సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి! దాంతో ప్రభుత్వం ఒక మెట్టు దిగింది! రాత్రి మళ్ళీ ఆ బోర్డు ను తెల్ల సైన్ పేపర్ తో మూసేసింది! పేరు మార్పు వెనక్కి తీసుకున్నట్లు అధికారిక ప్రకటన ఏమీ లేదు కానీ, తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్ బోర్డుకు అయితే మూతపడింది! కెసిఆర్ గత పదేళ్లలో తెలుగు భాష జోలికి రాలేదు! కాస్త పాండిత్యం తెలిసినవాడు, పుస్తకాలు చదివిన వాడు కాబట్టి ఆమాత్రం సోయ చూపించారు! రేవంత్ రెడ్డి కొంచెం దూకుడు స్వభావం! అందుకే యూనివర్సిటీలకు పేర్లు మార్చి కాస్త తెలంగాణ పరిమళం అద్దారు! ఆ మార్పు సానుకూల ధోరణితో కాస్త మంచి పేరు తెచ్చింది! ఆ ధోరణిలోనే తెలుగు తల్లి పేరు మార్చే ప్రయత్నం చేసి బొక్కా బోర్లా పడ్డారు!తెలుగు భాషలో ప్రభుత్వాన్ని నడుపుతూ తెలుగుపై కోపం ఎందుకు? తెలుగు అమ్మ భాష! మధురమైన భాష! తెలుగు భాషకు ప్రాచీన హెూదా విషయంలో చెన్నై కోర్టులో తగిన ఆధారాలు చూపించి కొట్లాడింది తెలంగాణ ప్రభుత్వమే! అలాంటిది తెలుగు తల్లిని అవమానించడం ఏమిటో! అడుసు తొక్కనేలా? కాళ్ళు కడగనేలా?

## పదోరోజు శ్రీ సర్వసిద్ధి దేవి గా దర్శనమిచ్చిన శ్రీ దేవీ కరుమారి అమ్మన్



విజయవాడ పశ్చిమ అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి )విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 58 వ,డివిజను లో సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జీ కి తూర్పు ముఖంగా ఉన్న శ్రీ దేవి కరుమారి అమ్మ శక్తి పీఠంలో గత పది రోజులుగా అత్యంత వైభవంగా దసరా ఉత్స వాలు జరుగుతుండగా బుధవారం అమ్మవారి ని ప్రత్యేకంగా అలంకరించారు. వందలాది మంది భక్తులు అమ్మవారి ని దర్శించుకున్నారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు తిలకించడానికి అమ్మవారి సన్నిధిలో భక్తులు పోటెత్తారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకిలో పురవీధుల్లో వైభవంగా పూరేగించారు. ధ్యానమ్ లిసిద్ధగంధర్వ యక్షాద్యైరసురైరమరైరపి సేవ్యమానా సదా భూయాత్ సిద్ధిదా సిద్ధిదాయినీ అంటూ పూజారులు ధ్యానం చేస్తుండగా భక్తులు భక్తి పారవస్యత సంతరించుకుని అమ్మవారి నామ కీర్తనలనతో శక్తి పీఠం ప్రాంగణం మారుమోగింది.

## ఎన్సిసి తోనే విద్యార్థులకు క్రమశిక్షణ

ఉయ్యూరు టౌన్, అక్టోబర్ 1 :- (వార్తా ప్రభ ప్రతినిధి) ఎన్సిసి తో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ధైర్య సాహసాలు అలవాటు





పడతాయని ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సిసి వింగ్ కమాండర్ అజిత్ సింగ్ రాటి చెప్పారు. ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సిసి ఆధ్వర్యంలో విశ్వశాంతి పాఠశాలలో నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ శిబిరంలో క్యాంపు కమాండెంట్, వింగ్ కమాండర్ అజిత్ సింగ్ రాటి, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ కన్నన్ పర్యవేక్షణలో విద్యార్థులకు డ్రిల్, ఫైరింగ్ లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అజిత్ సింగ్ రాటీ మాట్లాడుతూ పది రోజులు నిర్వహిస్తున్న శిక్షణలో ఇప్పటివరకు వివిధ అంశాలపై ఏడు గెస్ట్ లెక్చర్ కార్యక్రమాలను, గన్నవరం విమానాశ్రయంలో సిమ్యులేటర్ ఫ్లయింగ్, డ్రిల్, పలు సామాజిక సేవా కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలలో శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఆయా కార్యక్రమాలను ఫ్లైట్ లెఫ్టినెంట్ జాన్సన్, జూనియర్ వారెంట్ ఆఫీసర్ కేఎస్. సూరజ్, ఎన్సిసి అధికారులు బి.బ్రహ్మేశ్వరరావు, నీలి రామ్మోహన్, కల్పనా, పి. భాస్కరరావు, ప్రియాంక, కె.వి శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, పి. సురేష్, జీసిఐ హారిక, పి ఐ స్టాఫ్ బిస్ట్, సిపిఎల్ అక్కోజం చౌభా సింగ్, సార్జెంట్ కే. గోవింద రావు తదితరులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# శరణు శరణు దుర్గమ్మంటూ అమ్మవారికి కళా నివేదన





విజయవాడ పశ్చిమ అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)అయిగిరినందిని దుర్గమ్మను అమ్మా శరణం అంటూ కళా బృందాలు కనకదుర్గమ్మను కీర్తిస్తున్న దృశ్యాలతో ఇంద్రకీలాద్రి కళకళలాడింది. దసరా ఉత్సవాల సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఇంద్రకీలాద్రికి వచ్చిన కళాప్రదర్శకులు దుర్గమ్మను మనసారా కొలిచారు.కొండ దిగువన శ్రీ కనకదుర్గా నగర్ లో ఏర్పాటు చేసిన కళావేదిక పై ఉదయం కవులూరుకు చెందిన ఉదయశ్రీగీత బృందం భక్తి సంకీర్తన,సందీప్ మృదంగలయ విన్యాసం,పి. వి. ఏ ప్రసాద్ భక్తి సంగీత విభావరి ,కామేశ్వరి బృందం భక్తిరంజని, ఏలూరుకు చెందిన రమేష్ బాబు బృందం బుర్రకథ కార్యక్రమములు ఘనంగా జరిగాయి.విజయవాడకు చెందిన ఎన్. రిషిత, సహస్ర బృందములు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాల్లో అయిగిరి నందిని, శంభో శివ శంభో, మహా కనకదుర్గ, అమ్మవు నీవే అఖిలజగాలకు, దుర్గా శరణం నృత్యరీతులు భక్తులను భక్తి పారవశ్యంలో నడిపించాయి. నగరోత్సవం వేడుకల్లో మల్లేశ్వరి బృందం కోలాటం, రేవతి బృందం చెక్క భజనలు తెలుగు ప్రాచీన కళా వైభవమును భక్తుల ముందు సాక్షాత్కారింపజేశాయి.విజయవాడకు చెందిన స్వాతివాహిని బృందం,శోభ బృందం కూచిపూడి కళా వైభవంను ఇనుమడింపజేశారు.కళా బృందాలు అమ్మవారి ప్రసాదం, జ్ఞాపిక అందుకొని దుర్గమ్మ దర్శనంతో పరవశించారు.

# రుచి, సుచితో కస్టమర్ల మన్ననలు పొందాలి

● ఉన్నత ప్రమాణాలతోనే ఉన్నత స్థానం చేరాలి ● వాణి స్వీట్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు





విజయవాడ పశ్చిమ అక్టోబర్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి) వాణి స్వీట్స్ యాజమాన్యం రుచి, సుచితో కస్టమర్ల మన్ననలు పొందాలని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు అన్నారు. బుధవారం క్రాంబ్వే రోడ్డు లోని వాణి స్వీట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్కటి రుచి, సుచితో కూడిన స్వీట్లను అందించినప్పుడే కస్టమర్ల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు . వ్యాపార రంగంలోకి నూతనంగా ప్రవేశించిన వాణి స్వీట్స్ యాజమాన్యం పల్లపోతు వెంకట్ , వందన రేఖ దంపతులు విజయవంతం కావాలని మరింత మందికి ఉపాధి కల్పించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు సురేష్, ధనలక్ష్మి, చంద్రశేఖర్ రావు,( బుజ్జి) తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ మహిషాసుర మర్దని దేవి అలంకారంతో దర్శనమిచ్చిన చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మిఅమ్మవారు








విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 1: (వార్తా ప్రభ ప్రతినిధి) దసరా ఉత్సవాల సందర్భంగా చిట్టి నగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు బుధవారం మహార్నవమి సందర్భంగా సందర్భంగా శ్రీ మహిషాసుర మర్దని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ప్రారంభమైన పదవ రోజున భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ మహిషాసుర మర్దని దేవి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళాశ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ దసరా వేడుకలను పురస్కరించుకొని ప్రతి రోజు వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు దేవస్థానానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. దేవస్థానానికి విచ్చేసే ప్రముఖులను ఆలయ మర్యాదలతో ఉచిత రీతిన సత్కరిస్తున్నామని చెప్పారు. ప్రతినిత్యం దేవస్థానం ప్రాంగణంలోని కళావేదికపై సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, సహాయ కార్యదర్శిలు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకటరావు,కమిటీ సభ్యులు కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన సాంబశివరావు, పిళ్ళా విజయ్ కుమార్ , బంక హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మనసంతా అమ్మతో..భవానీల రాకతో కొండపై పెరిగిన రద్దీ...

- పకడ్బందీ ఏర్పాట్లతో అందరికీ సంతృప్తికర దర్శనం - అధికార యంత్రాంగంపై భక్తుల ప్రశంసల వర్షం







విజయవాడ పశ్చిమ అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)సాధారణ భక్తులకు తోడుగా... భవాని మాలధారుల రాకతో ఇంద్రకీలాద్రి పర్వతం జై భవాని నినాదాలతో మార్మోగుతోంది. రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాల నుంచే అధికార యంత్రాంగం ఒక నిర్ణీత పద్ధతిలో ఎక్కడా భక్తుల రద్దీ కారణంగా ట్రాఫిక్ అవరోధాలు ఎదురుకాకుండా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, నగర పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శీనానాయక్ లు ఇస్తున్న ఆదేశాలతో చక్కని సమన్వయంతో భక్తులకు అవసరమైన ప్రాథమిక అవసరాలను తీర్చేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ అవకాశము కల్పించడంతో మహిళా భక్తుల సంఖ్య బాగా పెరిగింది. అమ్మ దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తునికి సంతృప్తికర దర్శన భాగ్యం లభిస్తోంది. అధికార యంత్రాంగం నవరాత్రి ఉత్సవాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న వివిధ శాఖలకు చెందిన ఇతర ప్రాంతాల అధికారులకు సైతం ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తోంది. సాధారణ భక్తుల సంతృప్తికర దర్శనమే లక్ష్యంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చింది. భక్తులకు సురక్షిత తాగునీరు, బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ, చిన్నారులకు వేడిపాలు, అత్యవసర వైద్య సదుపాయం వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనలో అధికారులు పలు జాగ్రత్తలు తీసుకున్నారు. భవానీల కోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎంతో భక్తితో మాలధారణ చేపట్టిన భవానీలు మాలధారణ విరమణ సమయంలో ఎక్కడా అసంతృప్తి తలెత్తకుండా అమ్మ దర్శనం కోసం ఇంద్రకీలాద్రి పర్వతానికి వచ్చిన ప్రతీ ఒక్కరు భక్తి భావంతో దర్శించుకునేందుకు ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆధ్యాత్మిక అలౌకిక ఆనందానుభూతులతో దర్శన భాగ్యం కల్పించడమే లక్ష్యంగా వివిధ శాఖలు తీసుకుంటున్న చర్యలతో భక్తులు తమ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# దుర్గమ్మ సేవలో మాజీ మంత్రి వెలంపల్లి

### బ్రాహ్మణలో జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి





విజయవాడ పశ్చిమ అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా విజయవాడ పశ్చిమ లోని పలు పందిర్లలో నిర్వహించిన దసరా మహెూత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్థానిక బ్రాహ్మణ వీధిలోని శ్రీ కాశీ అన్నపూర్ణ దేవస్థానం నందు జరుగుతున్న దసరా మహెూత్సవాలలో భాగంగా ఈరోజు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు..అలాగేస్థానిక పులిపాటి వారి వీధిలో చిట్టూరి కాంప్లెక్స్ నందు బెంగాలీ దుర్గా మాత అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా మహెూత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు, కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మండెపూడి ఛటర్జీ పాల్గొన్నారు.

## శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి పదవరోజు శ్రీ మహిషాసుర మర్దని దేవిగా భక్తులకు దర్శనం



విజయవాడ పశ్చిమ అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి )విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిశ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పదవరోజు శ్రీ మహిషాసుర మర్దని దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ, వెల్లడించారు , బుధవారం భీమనవారిపేట పాల ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్నటువంటి శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పదవరోజు శ్రీ మహిషాసుర మర్దని దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చారని ఈ సందర్భంగా వారు తెలిపారు, నవరాత్రులను పురస్కరించుకొని ఆలయంలో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ వారి పర్యవేక్షణలో తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ సంవత్సరం దసరా 11 రోజులు రావడంతో 11 రోజులు 11 అవతారాలతో అమ్మవారు భక్తులకు దర్శనం ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## దసరా మహెూత్సవములు సందర్భంగా విజయవాడ దుర్గమ్మకు టీటీడీ పట్టువస్త్రాలు సమర్పణ.





విజయవాడ పశ్చిమ అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడలో జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరపున ప్రతి ఏటా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం సంప్రదాయం. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల మధ్య ఉన్న ఈ ఆధ్యాత్మిక బంధాన్ని ఈ అర్పణ చాటిచెబుతుంది.శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో టి. టి. డి దేవస్థాన తరుపున ఎక్స్-అఫీషియో సభ్యులు రామచంద్ర మోహన్ టీటీడీ సభ్యులు ఎన్. సదాశివ రావు (దొండపాడు గ్రామం, తుళ్ళూరు మండలం) తమ కుటుంబంతో కలిసి దుర్గమ్మ దేవాలయానికి చీర, పట్టు వస్త్రాలు సమర్పించారు.టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు సుచిత్ర యల్లా, ట్రస్ట్ సభ్యులు అనుగోలు రంగశ్రీ, తమ్మిశెట్టి జనక దేవి.. టీటీడీ ఉద్యోగులైన సూపరింటెండెంట్ సూర్యనారాయణ మరియు ఇతర సిబ్బందితో కలిసి దుర్గమ్మ గుడికి చీర, పట్టు వస్త్రాలను తీసుకొచ్చారు.టి. టి. డి ఆధ్వర్యంలో పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి దుర్గమ్మకు సమర్పిస్తారు. విజయదశమికి ముందు వచ్చే శుభ దినాల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ అలంకరణ కోసం సమర్పించిన పట్టుచీరను అమ్మవారు ధరించి భక్తులకు దర్శనమివ్వడం ఒక ప్రత్యేక ఆకర్షణ. ఈ సందర్భంగా, టీటీడీ అధికారులు అమ్మవారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తారు.ఈ సంప్రదాయం రెండు దేవస్థానాల మధ్య ఉన్న ధార్మిక బంధాన్ని ప్రతిబింబించడమే కాకుండా, రెండు పుణ్యక్షేత్రాల భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. ఈ అర్పణ ద్వారా, తిరుమల శ్రీవారి దీవెనలు విజయవాడ దుర్గమ్మ సన్నిధానంలో కూడా నిలిచి ఉంటాయని భక్తులు విశ్వసిస్తారు. దుర్గ గుడి తరపున ఈఓ శీనా నాయక్, కొత్త చైర్మన్ బొర్రా రాధాకృష్ణ టీటీడీ అధికారులకు ఆలయ మర్యాదలు ఏర్పాటు చేసి, ఆశీర్వచనం చేయించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

# నెలలో మొదటి రోజునే ఠంచనుగా పింఛన్ల పంపిణీ

● రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం** అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం పింఛనుదారులకు ప్రతి నెల మొదటి రోజునే ఠంచనుగా పింఛన్లను అందించి ఆర్థిక భద్రత కల్పిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.బుధవారం ఉదయం ఆయన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ (డిసిఎంఎస్) బండి రామకృష్ణతో కలిసి నగరంలోని 12వ డివిజన్ నోబుల్ కాలనీలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి స్వయంగా పింఛన్లు అందించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రూ.200 ల పింఛన్ మొత్తాన్ని ఒకేసారి రూ.2 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను రూ. 3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి పింఛనుదారులను ఆర్థికంగా ఆదుకుందన్నారు. వికలాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.10 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ఉన్న అభాగ్యులకు రూ.15 వేలు పింఛన్ అందించి వారి జీవితాలకు అండగా నిలబడిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దాదాపు 64 లక్షల మందికి ఈ సాయం ఆంధ్రప్రదేశ్‌లో లభిస్తోందని అన్నారు. అదేవిధంగా దీపం పథకం కింద మూడు కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం కింద 68 లక్షల మంది విద్యార్థులకు దాదాపు రూ.10 వేల కోట్ల నిధుల జమ, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పీఎం కిసాన్ తో కలిపి తొలి విడతగా రూ.7 వేలు అందించామని, త్వరలో మరో విడతగా రూ.7 వేలు అందించనున్నామని మంత్రి తెలిపారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో వెలుగునింపుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరి ఇంటికీ సంక్షేమ పథకాలు చేరవేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందన్నారు. ప్రజల ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా, పేదల కష్టాలు తగ్గించేలా పాలన సాగుతోందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ మెంబర్ లంకె నారాయణ ప్రసాద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మచిలీపట్నం టౌన్ పార్టీ ప్రెసిడెంట్ లోగిశెట్టి వెంకట స్వామి, 12వ డివిజన్ ఇంచార్జ్ బొమ్మిడి శ్రీరాములు, మాదివాడ రాము తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 01(వార్తా ప్రభ ప్రతినిధి):**సీనియర్ సిటిజన్స్ మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కొండపల్లి ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, ఎన్టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ రామాంజనేయులు ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ అయిపోయి వృద్ధాప్యంలో కూడా సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చిన అసోసియేషన్ సభ్యులను అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ చైర్మన్, చీఫ్ ఇంజనీర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ కేవి ఆచారి, అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు సమాజ నిర్మాణ కారకులు - జాయింట్ కలెక్టర్



**మచిలీపట్నం** అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి) వృద్ధుల అనుభవం, జ్ఞానం, సలహాలు సమాజ నిర్మాణానికి విలువైనవని, వారు కుటుంబాలు, సమాజాలలో సాంప్రదాయ విలువలను, సంస్కృతిని నిలబెట్టడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు వయోవృద్ధులను, వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులను సన్మానించారు. అనంతరం తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, 2007 గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు సమాజ నిర్మాణానికి కీలకమైనవారే అయినప్పటికీ వారి పాత్ర, గౌరవం, ఆధునికత, సామాజిక మార్పుల కారణంగా క్షీణిస్తోందన్నారు. వారిని సమాజ నిర్మాణ కారకులుగా పరిగణించడానికి, వారిని గౌరవించడం, వారి అనుభవాన్ని ఉపయోగించుకోవడం, వారి మానసిక, శారీరక శ్రేయస్సును పెంపొందించడం చాలా అవసరం అన్నారు. విలువలు లేని సమాజం కూలిపోతుందని, సమాజంలో విలువలు పెంపొందించడానికి వృద్ధుల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, కుటుంబాలలో వారి మనవళ్లు మనవరాళ్లకు బలవంతంగానైనా నైతిక విద్య, జీవిత పాఠాలు నేర్పించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, వయోవృద్ధుల సంఘం అధ్యక్షుడు గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతి సాంప్రదాయాలకు అదం పడుతున్న విజయ నర్తనం కొండపల్లి ఉత్సవాలు

### ఉత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తున్న చైర్మన్ మరియు అధికారులు -జంపాల సీతారామయ్య





**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**విజయ నర్తనం కొండపల్లి ఉత్సవాల పేరుతో ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవాలు ప్రజలకు సాంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తున్నాయని అన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య.ఇలాంటి ఒక చక్కని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మున్సిపల్ అధికారులను అభినందించారు. ముందుగా దుర్గమ్మ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారత్ గ్యాస్ కంపెనీ ఏర్పాటు చేసిన స్టాల్ ను కంపెనీ నిర్వాహకులు హరిబాబు సందర్శించారు.కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. నాట్యచారుల ను గౌరవించి సన్మానించారు. ప్రదర్శించిన పిల్లలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, నాయకులను ఘనంగా సన్మానించారు.

# సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం శ్రమిస్తోంది.

● సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం.
● మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం శ్రమిస్తూ ముందుకు సాగుతోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం మంత్రి నగరంలోని రహదారులు భవనాల అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని, ముఖ్యంగా పింఛన్లు, స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ నిర్వహణ సహా హామీలన్నీ పక్కాగా అమలు చేసి సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. మెగా డీఎస్సీతో దాదాపు 16 వేల ఉపాధ్యాయ నియామకాలను పారదర్శకంగా నిర్వహించి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం ద్వారా రోడ్లకు మరమ్మతులు చేపట్టామని, దీనితోపాటు అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఒకటో తేదీనే జీతాలు, పింఛన్లు ఇస్తూ ఆర్థిక భద్రత కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సమన్వయంతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. జిల్లా, పార్లమెంటు, నియోజకవర్గం, మండలం యూనిట్‌గా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రూ.2 కోట్ల వ్యయంతో విజయవాడ రహదారి అభివృద్ధికి చర్యలు చేపట్టామని, మూడు స్తంభాల సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు 80 అడుగులకు విస్తరించేందుకు కార్యాచరణ చేపట్టామని తెలిపారు. ఖేలో ఇండియా పథకం కింద రూ.13 కోట్లతో గతంలో ఆగిపోయిన పనులను ప్రారంభించామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని, అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కాబోతున్నాయన్నారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, కర్నూలు ఇండస్ట్రియల్ పార్క్ పూర్తి చేస్తామని, 2047 నాటికి దేశంలోనే అగ్రస్థాయి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడం కోసం కూటమి ప్రభుత్వం కష్టబడి పని చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

## జీఎస్టీ సవరించడం వల్ల పేదలకు మేలు

### శాసనసభ్యులు యార్లగడ్డ



**గన్నవరం :** అక్టోబర్ 1 :**(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బుధవారం ఉదయం గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జీఎస్టి పన్ను తగ్గించడం ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు ప్రతినెలా రూ.15 వందల రూపాయల వరకు ఆదావుతుందన్నారు. గడిచిన మూడు నాలుగు రోజుల్లో తాను పలు దుకాణాలలో విక్రయాలను పరిశీలించి కొనుగోలు దారులు, విక్రయదారులతో మాట్లాడగా పన్ను తగ్గింపు వల్ల వస్తువులు రేట్లు తగ్గినట్లు చెప్పారన్నారు. సరుకుల ధరలు తగ్గటం వల్ల కొనుగోళ్ళు పెరిగాయని తద్వారా వ్యాపారం పెరిగినట్లు తెలిసిందన్నారు. గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకుగాను కేసరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కాఫీ షాప్ ను ప్రారంభించినట్లు వెంకట్రావ్ వివరించారు. గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. క్రికెట్ బాక్సు ఏర్పాటు ద్వారా గ్రామాల్లో యువకులకు క్రికెట్ ఆడుకునేందుకు వీలు కలుగుతుందని ఇదే సమయంలో పంచాయతీ ఆదాయం వస్తుంది అన్నారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలో కొందరు అధికారులు సమస్యల పరిష్కారం పట్ల అలసత్వం వహిస్తున్నారని అలసత్వాన్ని వీడాలని యార్లగడ్డ హెచ్చరించారు. ప్రతి నెల ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు యార్లగడ్డ తెలిపారు. పింఛన్ల పంపిణీ అనంతరం కేసరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుంభకోణం కాఫీ షాప్ ను ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొడ్డళ్ళ చిన్న రామారావు, చిరుమామిళ్ల సూర్యం, బచ్చుల బోసు, గూడపాటి తులసి మోహన్, ఎం ఎల్ వి ప్రసాద్, సర్పంచ్ చేబ్రోలు మౌనిక, ఈవో ప్రసాద్, అన్నే హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ- ఆనందం మెండుగా




విజయ దశమి పర్వదినము
విజయోత్సవ శుభదినము
ఇంటిల్లిపాదికిలలో
పంచిపెట్టును సంబరము
'అజ్ఞాత వాసము' చెర
వీడిన మహత్తర వేళ
ఎద ఎదలో యేరులా
పారిన ఆనందహేల
కష్టాల కొలిమిలోన
నష్టాల బాటలోన
పయనించే వ్యక్తులకు
దసరా స్ఫూర్తి మనసులకు
మనసులోని మలినాలు
కడుగుకున్న గొప్పదనము
అదే కదా అసలు సిసలు
విజయ దశమి మహోత్సవము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ చేజర్లలో ట్రాక్టర్లతో ర్యాలీ





**చేజర్ల అక్టోబర్ 1 (వార్తాప్రభ)** దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మరియు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనల మేరకు మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో చేపట్టడం జరిగినది.రైతులు మరియు కూటమి నాయకులు ట్రాక్టర్లతో అగ్రికల్చర్ ఆఫీస్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని సూపర్ సిక్స్ సూపర్ గా అమలు చేశారని జీఎస్టీ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని జీఎస్టీని భారీ స్థాయిలో తగ్గించి ప్రజలందరికీ లబ్ధి చేకూర్చేలా చేసినందుకు రైతులు ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొని 12 శాతం నుంచి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి అగ్రికల్చర్ ఏ.వో హిమబిందు నెల్లూరు జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచలరెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ చేజర్ల సొసైటీ అధ్యక్షులు వీరరాఘవ రెడ్డి మరియు మండల తెలుగుదేశం పార్టీ తదితర సీనియర్ నాయకులు రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని




**కనిగిరి అక్టోబర్ 1 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి ఏఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కనిగిరి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, వారి కుటుంబ సభ్యులకు, నియోజకవర్గంలోని ప్రజలందరికీ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున పదవరోజు ప్రజలంతా సంతోషముతో పండుగ జరుపుకునే విజయదశమి దసరా పండగ అని తెలిపారు. అదృష్టం, సంపదకు గుర్తుగా వస్తువులను శుభ్రం చేసి వాటిపై ప్రార్థనలు చేస్తూ పూజిస్తారని, తొమ్మిది రోజులు దుర్గాదేవిని వివిధ అలంకార రూపాలలో భక్తులకు దర్శనం ఇచ్చి, దుర్గాదేవి కృపకు భక్తులు పాత్రులవుతారని ఈ విజయదశమి పండుగను నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆనందంతో, అహల్లాదంగా జరుపుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## లారీ డ్రైవర్ల ప్రాణాలతో హెచ్ పీ సీ ఎల్ చెలగాటం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 01(వార్తా ప్రభ ప్రతినిధి):**లారీ డ్రైవర్ల ప్రాణాలతో హెచ్ పీ సీ ఎల్కొండపల్లి హెచ్ పీ సీ ఎల్ యాజమాన్యం చెలగాటమాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు లారీ డ్రైవర్లు.హెచ్ పీ సీ ఎల్ నిర్లక్ష్య వైఖరి పట్ల సమ్మె చేపట్టారు. లారీ డ్రైవర్ సీఐటీయూ మద్దతు తెలిపారు. వివరాలు పరిశీలిస్తే బుధవారం కొండపల్లి లోని హెచ్పిసిఎల్ కంపెనీ నుండి గ్యాస్ సిలిండర్లు కూడిన లారీ బయలుదేరింది. సిలిండర్ నుండి గ్యాస్ లీకౌతున్నా విషయం గమనించి లారీ డ్రైవర్ లారీని నిలిపేశాడు. కంపెనీ ప్రతినిధులకు తెలిపిన వారు పట్టించుకోకుండా లారీ తీసుకువెళ్లాలని నిర్లక్ష్య సమాధానం ఇచ్చారు. గ్యాస్ లీగ్ అవుతుంటే ఎలా ట్రాన్సర్ చేయాలని లారీ డ్రైవర్ లారీని నిలిపివేసారు. దీనిపై డ్రైవర్లు యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు పోతాయని.. ఇంత నిర్లక్ష్యంగా యాజమాన్యం వ్యవహరించడం తగదని అన్నారు.కంపెనీలో లోడింగ్ కి వెళ్ళే రహదారి కూడా అధ్వాన్నంగా ఉందని, డ్రైవర్లకు కనీస సౌకర్యాలు కూడా లేవని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు.సంస్థ యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె కొనసాగిస్తామని అల్టిమేటం జారీ చేశారు.

## ఎంపీడీఓ అలీషా బాబు బాధ్యతలు స్వీకరణ



**చేజర్ల అక్టోబర్ 01 (వార్తాప్రభ)** చేజర్ల మండల ఎంపీడీఓగా ఎ.అలీషా బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీలలో భాగంగా బాపట్ల నుండి చేజర్ల మండలానికి బదిలీ అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ అలీషా బాబు మాట్లాడుతూ మండల పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి కృషి చేస్తానని ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 13 వ రోజుకు చేరిన లారీ ఓనర్స్ సొసైటీ రిలే నిరాహార దీక్షలు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**ఉచిత బూడిద లోడింగ్ చేయాలని, బూడిద అమ్మకం కాంట్రాక్టు రద్దు చేయాలని డాక్టర్ ఎన్టీటీపీఎస్ టిప్పర్, లారీ ఓనర్స్ సొసైటీ తలపెట్టిన రిలే నిరసన దీక్షలు గురువారానికి 8వ రోజుకు చేరుకున్నాయి. జెన్కో సంస్థ తన స్వలాభం కోసం స్థానిక ట్రాన్స్పోర్టర్స్ పొట్ట కొట్టే నిర్ణయం తీసుకోవడం వల్ల నెల రోజులుగా లారీ లకు కిరాయిలు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని సొసైటీ అధ్యక్షుడు కోయ వెంకట్రావ్ తెలిపారు. కొండపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు దీక్షదారులకు నిమ్మ రసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. మైలా సైదులు, సభ్యులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన అక్కల గాంధీ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవ పక్వాడ్ కార్యక్రమాలలో భాగంగా కొండపల్లి ఆంధ్రా పబ్లిక్ స్కూల్ గ్రౌండ్ లో జరిగిన కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు బుధవారం నాడు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) బహుమతులు ప్రదానం చేశారు. సేవ పక్వాడ్ కార్యక్రమంలో క్రీడలను ప్రోత్సహించే విధంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, కోచ్ సాయి రామ్, డాక్టర్ చక్రవర్తి, పోతన సత్యనారాయణ,రిఫరీ బీ మాధవరావు, మహిళా మోర్చా నాయకురాలు చిగురుపాటి లక్ష్మి, రచ్చ శిరోమణి,నక్క రమేష్,కృష్ణంరాజు,చిట్టెలు హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# దివిసీమ గాంధీకి నివాళు లర్పించిన శీలం అశ్విని కుమార్



**కోడూరు, అక్టోబర్ 1 (వార్తా ప్రభ)** :దివిసీమ పునర్నిర్మాణంలో మండలి వెంకటకృష్ణారావు చేసిన సేవలు ఎనలేనివని, అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అల్లుడు శీలం అశ్విని కుమార్ అన్నారు.కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండలి వెంకటకృష్ణారావు శత జయంతోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.గత నెల 19 తేదీ నుండి కోడూరు ప్రధాన సెంటర్ గల వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి లర్పిస్తున్నారు.బుధవారం నాడు శీలం అశ్విని కుమార్ పాల్గొని వెంకట కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివిసీమ ప్రాంతానికి కృష్ణారావు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, పిట్టలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పుత బోయిన కరుణ్ కుమార్, నీటి సంఘాల అధ్యక్షులు బడే భవనారాయణ, కోడూరు పట్టణాధ్యక్షుడు కోట రాంబాబు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు జరుగు ఆదినారాయణ,మంగళగిరి శ్రీనివాసరావు, యర్రంశెట్టి దామోదర్ రావు,ముద్దినేని చంద్రరావు, కాగిత రామారావు, కొల్లి వెంకటేశ్వరరావు, కడవకొల్లు శ్రీనివాసరావు,పెద్ది బాబురావు మల్ల వెంకటేశ్వరరావు, సనక జగన్, అప్పికట్ల వినోద్ అడుసుమిల్లి రాము, అంద్రాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ గా విజయ నర్తనం

**ప్రేక్షకులకు కనువిందు చేస్తున్న సాంస్కృతిక నృత్యాలు**




**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక పవిత్ర సంగమం వద్ద విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ్ వేదికపై ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు వీనుల విందుగా సాగుతున్నాయి. పదో రోజు బుధవారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. యల్లమ్మ, ధన్ దాబా ధన్ ఫోక్ సాంగ్స్ ఉర్రూతలూగించాయి. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన కళాకారుణులకు అతిథులు సర్టిఫికెట్లు అందజేశారు. ఉదయం, సాయంత్రం అమ్మ వారి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, కూటమి నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాసన ఛాంపియన్‌షిప్‌తో అమరావతికి ప్రత్యేక గుర్తింపు

**ఉత్సాహంగా.. ఉల్లాసంగా ముగిసిన జాతీయ యోగాసన పోటీలు**




**విజయవాడ:అక్టోబర్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** నగరంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో నాలుగు రోజుల పాటు జరిగిన 6వ జాతీయ జూనియర్, సీనియర్-సి యోగాసన ఛాంపియన్‌షిప్ బుధవారం ఉత్సాహంగా.. ఉల్లాసంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పోటీల ద్వారా అమరావతికి ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. యోగా సాధన ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరదారుఢ్యం పెంపొందుతుందన్నారు. నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను ఒక భాగంగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఇటీవల విశాఖ వేదికగా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మూడు వరల్డ్ రికార్డులను నమోదు చేసుకోగా.. విజయవాడలో ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు. గౌరవాధ్యక్షుడుగా హాజరైన యోగా భారత్ ప్రధాన కార్యదర్శి జైదీప్ ఆర్య మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో యోగా పాత్ర అనిర్వచనీయమైందన్నారు. ఈ పోటీల నుంచి భారత జట్టుకు ఎంపికైన క్రీడాకారులు వచ్చే ఏడాది జపాన్‌లో జరిగే ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లో తలపడతారన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్, 2036 జరిగే ఒలింపిక్స్‌లో యోగాను ప్రవేశపెట్టినున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో భారత యోగా క్రీడాకారులు రాణించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం ఎంతైనా అవసరమన్నారు. రాష్ట్రంలోని ప్రతి స్టేడియంలో ఒక యోగా కోచ్‌ను నియమించాలన్నారు. ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ప్రాణాయామం, ధ్యానం చేయాలని ఆయన సూచించారు.



యోగా సాధన ద్వారా ఎన్నో అద్భుతాలు సాధించవచ్చన్నారు. రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షుడు గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, అమరావతికి ఒక ప్రత్యేక స్థానం కల్పించేందు గత మూడు నెలలుగా పోటీల నిర్వహణా కమిటీలు విశేషంగా కృషి చేశాయని కొనియాడారు. విజేతలందరికీ అభినందనలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ విశిష్టతను చాటిచెప్పాలని విజేతలను కోరారు. కార్యక్రమంలో హైకోర్టు జడ్జి జస్టిస్ శేషసాయి, ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు, సిద్దార్థ అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు మలినేని రాజయ్య, పాలడుగు లక్ష్మణరావు. రాష్ట్ర ప్రైవేటు వైద్య దంత కళాశాలలు యాజమాన్య సంఘం అధ్యక్షుడు జి.భాస్కరరావు ఎన్టీఆర్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాషా, రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం అధ్యక్షురాలు ఎ.రాధిక, ఉపాధ్యక్షుడు ఎం.రాజశేఖరరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ప్రేమ్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ సంఘం అధ్యక్షుడు కొంగర సాయి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

# జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి - జాయింట్ కలెక్టర్



**మచిలీపట్నం అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు ప్రతిఒక్కరికీ అందేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిఎస్టి 2.0 సంస్కరణల ప్రచార కమిటీ సభ్యులతో సమావేశమై విస్తృత ప్రచారానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కిరాణా సామాగ్రి, ఆరోగ్యం జీవిత బీమా, దుస్తులు, పాదరక్షలు, ఔషధాలు, స్టేషనరీ, ఎలక్ట్రానిక్, రవాణ, వ్యవసాయ పరికరాలు, రోజువారీ నిత్యవసరాలు తదితర వస్తువులు తగ్గించిన జిఎస్టి ధరలతో తక్కువ ధరకే పొందవచ్చన్న విషయాన్ని ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. దీనికోసం తొలిగా పట్టణ ప్రాంతంలో ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అక్కడ వివిధ శాఖలకు సంబంధించి స్టాల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఆ కార్యక్రమంలో ఆయా శాఖలు గతంలోని ధరలకు జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన ధరలను ప్రజలకు వివరించి అవగాహన కలిగించాలని సూచించారు. దీనిపై ప్రచార కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టి కార్యచరణ రూపొందించాలని జేసీ అధికారులకు సూచించారు.సమావేశంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ కల్పన, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి జడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, ఈవెంట్ మేనేజర్ జెమినీ ఆనంద్, డిఆర్డిఏ, మెప్మా పీడీలు హరిహరనాథ్, సాయిబాబు, డిపిఓ డాక్టర్ జే అరుణ, ఐ సి డి ఎస్, విద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగానే అక్రమ అరెస్టులు



**వైఎస్ఆర్సిపి నాయకుల విమర్శ**

**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 01 (వార్తా ప్రభ ప్రతినిధి):** కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేయకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేసి అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని విమర్శించారు కొండపల్లి మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి నాయకులు. ఇబ్రహీంపట్నంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు కోమటి కోటేశ్వరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గా విఫలం అయ్యారని సోషల్ మీడియా వేదికగా తన భావాన్ని వ్యక్తపరిస్తే అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం రెడ్ బుక్ రాజ్యాంగం కాదా అని ప్రశ్నించారు. బీసీ నేత అరెస్టు తో మాజీ మంత్రి మైలవరం పోలీస్ స్టేషన్ ఎదుట భైఠాయించి నిరసన తెలిపితే మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ జోగి రమేష్ పై కేసు నమోదు చేయడం దారుణం అన్నారు.అనంతరం మహిళా విభాగం నేతలు మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని వైసీపీ నేతలను, కార్యకర్తలను రాజకీయం గా కక్ష సాధింపు చర్యలకు దిగితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని తేల్చి చెప్పారు. సమావేశం లో వైసీపీ నాయకులు పోరంకి శ్రీనివాస్ రాజు, మిక్కిలి శరభయ్య,కుంచం జయరాజు, మహిళా విభాగం నేతలు ఈశ్వరి, రాణి పాల్గొన్నారు.

# ఘనంగా మోదీజీ జన్మదిన వేడుకలు.

**గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన రాజా వాసిరెడ్డి మనోజ్ కుమార్**



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 1(వార్తాప్రభ)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సేవ పక్షోత్సవాలలో భాగంగా రాజా వాసిరెడ్డి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఫలములు పంపిణి చేసారు, ఈ సందర్భంగా రాజా వాసిరెడ్డి మనోజ్ కుమార్ అక్కడ వైద్యం పొందుతున్న చంటిబిడ్డలని , మహిళలని పరామర్శించారు, వారు పొందుతున్న వైద్యసేవల గురించి వాకబు చేసారు, చికిత్య పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ తో చర్చించారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం నిడదవోలు అధ్యక్షుడు మోర్త సాయి కుమార్ , గోపాల్ రావు , వేణు, డాక్టర్ శ్రీ లక్ష్మి , ఆరోగ్యశ్రీ ఇంచార్జి సుధీర్, బీజేపీ కార్యకర్తలు, పాల్గొన్నారు .

# వల్లభనేని బాల శౌరి కు వినతిపత్రం అందించిన బీసీ సంక్షేమ సంఘం.



**మచిలీపట్నం అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బుధవారం మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి కి,కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మచిలీపట్నం రైల్వే స్టేషన్ లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ గతంలో తిరుపతికి మచిలీపట్నం నుంచి రైలు సర్వీసు ఉండగా దాన్ని నిలిపివేయడం జరిగిందన్నారు. దీనివల్ల ప్రయాణికులు గుడివాడ నుంచి తిరుపతికి వెళ్లవలసి వస్తుందని,ఇది ఇబ్బందికరంగా ఉందని కాబట్టి సంబంధిత సర్వీస్ ని మచిలీపట్నం నుంచి పునరుద్ధరించాలని కోరామన్నారు. అలాగే యశ్వంతపూర్ సర్వీస్ మచిలీపట్నం నుంచి వారంలో మూడు రోజులు మాత్రమే అందుబాటులో ఉండగా, ప్రతిరోజు సంబంధిత సర్వీస్ అందుబాటులో ఉండాలని ఎం.పీ ని కోరడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రయాణికులు ప్లాట్ ఫారం లు మారడానికి ముఖ్యంగా వృద్ధులు,పిల్లల, దివ్యాంగుల సౌకర్యార్థం లిఫ్ట్,ఎస్కలేటర్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రయాణికులు రోగాల బారిన పడకుండా ఉండడం కోసం రైల్వే స్టేషన్లో పేమెంట్ వాటర్, ఫలహారశాలను అందుబాటులోకి తేవాలన్నారు. గతంలో రైతు బజార్ వద్ద ఉన్న రైల్వే బుకింగ్ కౌంటర్ ను పునరుద్ధరించి సేవలను మరల కొనసాగించాలని, పైన పేర్కొన్న సమస్యలనింటిని తక్షణమే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ బి.సి సంక్షేమ సంఘం తరపున ఎం.పీ బాలసౌరికి వినతి పత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారని సుబ్రమణ్యం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.వి.ఆర్.రాజు, జన్ను గోవిందు, నిక్కు రాధాకృష్ణ, జోగి శివ, చింతపట్ల నాని, అన్సారి, ఎం.రామరాజు, భోగిరెడ్డి సుభాని, పెద్దిబోయిన సాంబయ్య, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గింపు.



**కోడూరు, అక్టోబర్ 1( వార్తా ప్రభ)** వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించి ప్రభుత్వం రైతుకు చేయూత అందిస్తుందని మచిలీపట్నం జీఎస్టీ అధికారిణి యం స్వరూప తెలిపారు.బుధవారం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమాన్ని కోడూరు రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించారు.వ్యవసాయ ఆధారిత రంగాలైన వెటర్నరీ,ఆక్వా రంగాలలో జిఎస్టి రైతులకు కలుగు ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కోడూరు మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్, వెటర్నరీ డాక్టర్ రోహిత్, రైతులు పురుగుమందుల షాపుల యజమానులు విఏఏలు పాల్గొన్నారు.

# చేజర్లలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**చేజర్ల అక్టోబర్ 1 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరి నాయుడు సూచనలతో చేజర్ల మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రావి పెంచల రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదుని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ ఆదేశానుసారం చేజర్ల మండల ఐ.టీడీపీ ఉపాధ్యక్షుడు షేక్.లతీఫ్ అహ్మద్ టీడీపీ చేజర్ల గ్రామ నాయకులు రావి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే పంచాయతీ కార్యదర్శి వై.శ్రీనివాసులు సిబ్బంది ద్వారా పింఛను అందజేశారు.

# దివ్యాంగులకు పెన్షన్ల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 01 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం లోని సహాయ మాత దివ్యాంగుల పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో ఎన్టీఆర్ భరోసా వికలాంగులకు పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొని పెన్షన్ అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు, దివ్యాంగులకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లను పెంచి అందజేస్తున్నారని అన్నారు.

# తిమ్మాయిపాలెంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**చేజర్ల అక్టోబరు 01 (వార్తాప్రభ)** చేజర్ల గ్రామ పంచాయతీలో తిమ్మాయిపాలెం కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కాలనీలో లబ్ధిదారులు అయినా వృద్ధులు వికలాంగులు వితంతువులకు పింఛన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండల సొసైటీ అధ్యక్షులు బి.వీరరాఘవ రెడ్డి అలాగే టిడిపి పార్టీ ఎస్సీ సెల్ చేజర్ల మండల అధ్యక్షుడు సోమవరపు హజరత్తయ్య జనసేన మండల నాయకులు షేక్ నజీర్ పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామస్థుల సంక్షేమానికి సహకరిస్తూ ఇలాంటి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహించడం ఆనందకరమని తెలిపారు.

# కొండపల్లి లో స్వచ్ఛ భారత్, వనమహోత్సవం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 1 (వార్తా ప్రభ ప్రతినిధి):** బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ పక్షోత్సవాల సందర్భంగా కొండపల్లిలో బుధవారం స్వచ్ఛ భారత్, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సేవే భగవంతుని సేవ అని ప్రధాని నమ్మారని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు రేగళ్ల రఘునాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి దాము భవానీ, కూనాల యుగంధర్, కోశాధికారి సేనాపతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచ దుకాణాల తనిఖీ



**కృత్తివెన్ను అక్టోబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద గొల్లపాలెం, పడతడిక, చిన్న గొల్లపాలెం గ్రామాలలో బాణసంచా దుకాణాలు కేంద్రాలను మచిలీపట్నం డి.ఎస్.పి సి.హెచ్. రాజా ఆధ్వర్యంలో అలాగే పెడన సర్కిల్ సిఐ కె నాగేంద్ర ప్రసాద్ కృత్తివెన్ను ఎస్ఐ ఎ.పైడిబాబు తనిఖీ లు చేసి వారి యొక్క లైసెన్స్ ని తనిఖీ చేసి రాబోయే దీపావళి పండగ సందర్భంగా మందు గుండు తయారు చేసే సమయంలో తీసుకోవాల్సిందిగా జాగ్రత్తలు పలు సూచనలు వారికి తెలియజేసారు

# పేదల ముఖంలో నవ్వు చూడాలనే సూపర్ సిక్స్ అమలు

-గుడివాడ 24వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..





**గుడివాడ,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** పేదల ముఖంలో నవ్వు చూడాలని, వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చెప్పారు. స్థానిక 24వ వార్డులోని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం పంపిణీ చేశారు. వార్డులోని లబ్ధిదారుల ఇళ్లకు వెళుతూ పింఛన్ నగదును వారికి అందజేశారు. లబ్ధిదారులతో, పాటు స్థానిక ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన్యత ప్రకారం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ప్రజానీకం ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ లబ్ధిదారులకు ఒకటో తేదీ కల్లా నగదు అందిస్తున్నామనీ, పెన్షన్ నగదును లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ బటన్ నొక్కుతున్నాననంటూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధిని గాడిలో పెట్టేందుకు నిర్విరామంగా పనిచేస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రజా ప్రయోజనాలు, రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం నినాదాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, 24వ వార్డు టిడిపి నాయకులు పండ్రాజు సాంబశివరావు, ఆరవ మురిగేష్, మణికంఠ, స్వామి, రాము, రమణ, ఆనంద్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**భర్త చనిపోయిన 45 రోజుల్లోనే భార్యకి పింఛన్ పంపిణీ.. :** బుధవారం గుడివాడ పట్టణం 11వ వార్డులో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి స్వయంగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా స్పౌస్ పెన్షన్ నగదు పంపిణీ చేసిన 11వ వార్డ్ టీడీపీ నాయకులు. భర్త (వీరస్వామి) చనిపోయిన కేవలం 45 రోజుల్లోనే భార్య (విజయలక్ష్మి) కి ఎన్టీఆర్ భరోసా స్పౌస్ పెన్షన్ ద్వారా నగదు పంపిణీ చేసిన టిడిపి నాయకులు సయ్యద్ జబిన్ షేక్ మౌలాలి, షేక్ కరిముల్ల, సయ్యద్ మోబిన్.. భర్త చనిపోయిన కేవలం 45 రోజుల్లోనే ఎన్టీఆర్ భరోసా స్పౌస్ పెన్షన్ ద్వారా పెన్షన్ నగదు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు శాసనసభ్యులు వెనిగండ్ల రాము లకు లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజానీకం ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పెన్షన్ లబ్ధిదారులకు ఒకటో తేదీ కల్లా నగదు అందిస్తున్నామనీ, పెన్షన్ నగదును లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు వెనిగండ్ల రాము సూచించారు.

# జీఎస్టీ సంస్కరణలు : సామాన్యుడికి వరం

● సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్.. అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్‌గిఫ్ట్ ఇచ్చిందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం మధ్యాహ్నం పాల్గొన్నారు. ముందుగా జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సమావేశ మందిరంలో పలు వ్యాపార సంఘాల పెద్దలు, కామర్స్ సంస్థల ప్రతినిధులు, వ్యాపార సంఘాల నాయకులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరు ప్రజలకు వివరించాలని పాత కొత్త ధరలను ప్రదర్శించేలా దుకాణాల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0 ధరలతో పేద, మధ్య తరగతి వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొనుగోలు శక్తి పెరిగి వ్యాపారస్తులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, రాష్ట్ర పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ బాలాజీ బాబు, అసిస్టెంట్ కమిషనర్ జగదీష్ బాబు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సునీత, రామస్వామి, పలు కామర్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఆర్.పి.లు, సంఘ సభ్యులచే ముగ్గుల పోటీలు.. :** బుధవారం గుడివాడ పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛోత్సవ్ – 2025 స్వచ్ఛతాహి సేవ మరియు సూపర్ జీఎస్టీ సూపర్ గిఫ్ట్ పై ఉదయం ఆర్.పి.లు మరియు సంఘ సభ్యుల చేత ముగ్గుల పోటీ నిర్వహించారు. తదుపరి ఈ ముగ్గులను ఎం.ఎల్.ఏ వెనిగండ్ల రాము, కమిషనర్ ఎస్. మనోహర్ మరియు అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాస రావు లు సందర్శించి ఈ యొక్క ముగ్గులలో బాగా ప్రతిభ కనబరిచిన వారికి ఫస్ట్, సెకండ్, థర్డ్ మరియు ఛాంపియన్ గిఫ్ట్ కూడా ఇవ్వడం జరిగింది.

## ఘనంగా బి ఎస్ ఎన్ ఎల్ రజతోత్సవ వేడుకలు



**గుడివాడ,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బిఎస్ఎన్ఎల్ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణం లోని ప్రధాన రహదారుల మీదుగా బిఎస్ఎన్ఎల్ జిందాబాద్ స్లొగన్స్ తో పట్టణం అంత కలియ తిరిగి ప్రజలను మమేకం చేసారు. ఈ సందర్భంగా గుడివాడ డివిజన్ ఏజిఎమ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ 01.10. 2000వ రోజున బిఎస్ఎన్ఎల్ డాట్ నుండి విడివడి ఒక ప్రభుత్వ రంగ సంస్థగ ఆవిర్భవించి 25 సంవత్సరాలు నిండిన సందర్భముగా సిల్వర్ జూబ్లీ జరుపుకుంటోందన్నారు. ఈ 25 సంవత్సరాలలో శరవేగముగా మారుతున్న టెక్నాలజీస్ అందిపుచ్చుకుని, ఇప్పుడు పూర్తి స్వదేశీ 4జి సాంకేతికతతో, ప్రపంచములో 5వ దేశముగా ఆవిర్భవించిందని తెలియజేసారు. ఆధునిక సాంకేతికతలు అయినటువంటి ఎఫ్‌టిటిహెచ్, శాటిలైట్ మరియు డేటా సెంటర్స్, ఏఐ సహా అన్ని సర్వీసులను అత్యుత్తముగా దేశానికీ అందిస్తోందన్నారు. వినియోగదారుల మన్ననలతో అతి తక్కువ ధరలకే సామాన్యులకు 4జి, ఎఫ్‌టిటిహెచ్ అందుబాటులోకి తెచ్చింది. ఈ క్రమంలో గుడివాడ బిఎస్ఎన్ఎల్ విభాగానికి సంబంధించిన అందరు అధికారులు మరియు ఉద్యోగస్తులు, ఫ్రాంఛైసీస్, రిటైలర్స్, రిటైర్డ్ ఉద్యోగులు బైక్ ర్యాలీ లో పాల్గొని ఈ యొక్క వేడుకను విజయవంతం చేసారు. ఈ కార్యక్రమం లో గుడివాడ డివిజన్ ఎస్‌డిఈ లు శ్రీమతి లక్ష్మి సుభేసి, నాగేంద్ర, అచ్చేశ్వర రావు, సతీష్, కుమార్, సోమన్న బాబు, శివనారాయణ, సుధీర్, రిటైర్డ్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరి నేత్రదానం - ఇద్దరికి కంటి చూపు

**గుడివాడ,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** బుధవారం ఏలూరు రోడ్డు నవోదయ బుక్ షాపు యజమాని కంచర్ల శ్రీనివాసు భార్య కంచర్ల శివ లీల మరణించారు వయసు 52 సంవత్సరాలు గత నాలుగు సంవత్సరాలుగా అనారోగ్యంగా ఉంటూ నారు మొన్న గుడివాడ వివాను హాస్పిటల్లో అడ్మిట్ అయినారు. ఈరోజు తెల్లవారుజామున 3:30కి చనిపోయినారు. వెంటనే నాకు శ్రీనివాస్ ఫోన్ చేసి నా భార్య చనిపోయినదని నేత్రదానం చేయించండి చెప్పండి అన్నారు. వెంటనే విజయవాడ ఎల్ విప్రసాదు హాస్పిటల్ కి ఫోన్ చేసి చెప్పగా టెక్నీషియన్ సాయి వచ్చి రెండు నేత్రాలు సేకరించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య మాట్లాడుతూ రెండు నేత్రాలు నలుగురికి అందులకు ఆపరేషన్ చేస్తారు చూపు వస్తుంది. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయించండి అపోహలు వద్దు అన్నారు. నేత్రదానం చేయాలనుకునే వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ 9346334954కి సంప్రదించాలనీ కోరారు.

## ఎన్.టీ.ఆర్. భరోసా పెన్షన్ లు పంపిణీ..



**పెనుగంచిప్రోలు, అక్టోబరు 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగి శేషగిరి రావు ,నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఆజాద్ బూత్ కో కన్వీనర్ చింతల పాండవులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఛైర్మన్లు నెరుసు, అంగడాలను ఘనంగా సత్కరించిన శ్రీకృష్ణ యాదవ సంఘం




**గుడివాడ,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** బుధవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఇటీవల కాలంలో దేవస్థానం చైర్మన్ లుగా ఎన్నికైన చిన్న శివాలయం దేవస్థానం చైర్మన్ గా నెరుసు సుభాష్ చంద్రబోస్, వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ అంగడాల సతీష్ కుమార్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి అనేక రకమైన పదవులు ఇస్తూ యాదవ కులానికి తగిన గుర్తింపును ప్రాధాన్యతనిస్తూ ముందు ముందు అనేక రకమైన పదవులను యాదవులకు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోరిపర్తి నాగ సుబ్బారావు, రాష్ట్ర యాదవ సంఘం ఉపాధ్యక్షులు జాజుల మునీంద్ర, జాజుల తాతారావు, శ్రీకృష్ణ ఎంటర్ప్రైజెస్ ప్రోపరేటర్ పల్లపోతు వెంకట నాగబాబు, బత్తుల ప్రసాద్, తలకొండ సత్యనారాయణ, గుదే రమణ గారు, పి. హరీష్ బాబు, నెరుసు ప్రసాద్, ప్రసాద్, నల్లపు రెడ్డి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం కలెక్టర్ గారి కార్యాలయం నందు జిల్లాలోని వయోవృద్ధులను సత్కరించు కార్యక్రమం నిర్వహించినారు. ఇందులో భాగంగా వృద్ధుల సంక్షేమ సంఘం గుడివాడ ఉపాధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి ని జిల్లా కలెక్టర్ సత్కరిస్తున్న దృశ్యం..

–గుడివాడ,అక్టోబరు 1 (వార్తాప్రభ) :

## వైభవంగా దేవి శరన్నవరాత్రులు



**తోట్లవల్లూరు,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** తోట్లవల్లూరు మండలంలో దేవి శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. స్థానిక శ్రీ భ్రమ రాంబ చెన్న మల్లికార్జున స్వామి ఆలయంలో అమ్మవారు శ్రీ మహి షాసుర మర్దని దేవిగా బుధవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి హరి దుర్గా నాగేశ్వరరావు, గుమస్తా శ్రీనివాస్ రెడ్డి పూజా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

## పింఛన్ సంబరాలలో కూటమి పెద్దలు





**విస్సన్నపేట,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు బీసీ కాలనీలో పింఛన్లు పంపిణీ చేశారు. తాతకుంట్ల గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులకు హెచ్ఐవి బాధితులకు తల సేమియా వ్యాధిగ్రస్తులకు పక్షవాత పీడితులకు పింఛన్లు అందిస్తున్నట్లు విస్సన్నపేట జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తెలిపారు. మూడు వేల రూపాయల పింఛన్ ను ఎన్టీఆర్ సామాజిక పింఛన్లన్నీ నాలుగు వేల రూపాయలకు, వికలాంగ పింఛన్ 6000 రూపాయలకు, శాశ్వత వికలాంగులకు 15 వేల రూపాయలు అందిస్తున్న ఘనత మన కూటమి ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీ మహా కాళికాదేవి అమ్మవారి సేవలో కృష్ణాజిల్లా దేవాదాయ శాఖ అధికారి నూతక్కి..



**గుడివాడ,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** స్థానిక బంటుమిల్లి రోడ్ లో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నిర్వహించబడుచున్న వార్షిక శ్రీ దేవి శరన్నవరాత్రులు దసరా మహోత్సవంలో భాగముగా బుధవారం కృష్ణాజిల్లా దేవాదాయ శాఖ అధికారి, మచిలీపట్నం నూతక్కి సాంబశివరావు శ్రీ మహా కాళికాదేవి అలంకరణలో గల శ్రీ అమ్మవారిని స్వామి వారిని దర్శించికొని యున్నారు. ఈ సందర్భంగా గుడివాడ దేవాదాయ శాఖ అధికారి ఉయ్యూరు సుధాకర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణు గోపాలరావు మేళా తాళములతో అర్చక స్వాములచే వేద మంత్రో చరణాలతో ఘన స్వాగతం పలికి శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వాదము తీర్థ ప్రసాదము అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు చిన్న మరియు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వృత్తిపరమైన స్వేచ్ఛ ఎక్కడ..?

● యూనియన్ పరిధి పరదా తొలగేనా..? ● ఏ శ్రీ పాద శ్రీ వల్లభ మహాసంస్థానం.



**పిఠాపురం, అక్టోబరు 1 (వార్తాప్రభ) :** పిఠాపురం ప్రముఖ పుణ్యక్షేత్రాలకు నిలయం.ఇక్కడ ప్రసిద్ధ ఆలయాలను దర్శించేందుకు, దేశ నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తూ ఉంటారు.ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు, స్థానికంగా కొన్ని రోజులు ఇక్కడే ఉంటూ, ఇతర ఆలయాలను దర్శించేందుకు రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేసుకుంటారు.దీన్నే అదునుగా చేసుకుని స్థానికంగా ఉండే ఆటో యూనియన్లు జులుం ప్రదర్శిస్తున్నాయి. యూనియన్ సభ్యులు తప్ప ఇతర ఆటోలు,ట్రావెల్స్ వారు ఎవరు సదరు దేవాలయాల పరిసరాల్లో భక్తులను ఎక్కించుకోకూడదనే హుకుం కూడా జారీ చేసినట్లు సమాచారం.ఒకవేళ యూనియన్ సభ్యులను కాదని,భక్తులను వారి గమ్య స్థానాలకు చేర్చేందుకు ఇతర డ్రైవర్లు తమ వాహనాలతో ముందుకు వస్తే, యూనియన్ సభ్యుల ఆగ్రహానికి వారు గురౌతున్నారు.భక్తులకు ఇతర వాహనాలు అక్కడ అందుబాటులో ఉండకపోవడంతో యూనియన్ సభ్యులు అడిగిందే రేటు అవుతుంది.మరి ముఖ్యంగా, ఈ సమస్య పట్టణంలోని స్థానిక శ్రీ పాద శ్రీ వల్లభ మహాసంస్థానం వద్ద తార స్థాయిలో ఉందనే చెప్పాలి.అక్కడ కొందరు యూనియన్ ముసుగులో జులుం ప్రదర్శిస్తూ, ఇతర వాహనాల రాకపోకలకు అడ్డుకట్ట వేస్తున్నారు.ఒకవేళ బయట వారు వచ్చి భక్తులను ఎక్కించుకునే ప్రయత్నం చేస్తే, ఇక అంతే సంగతులు...?,ఈ విషయాలు అనేక సార్లు బయటకు వచ్చినప్పటికీ, స్థానిక పోలీసులు, రవాణా శాఖ అధికారులు పెద్దగా శ్రద్ధ పెట్టకపోవడం శోచనీయం.వృత్తిపరమైన స్వేచ్ఛా హక్కుకు యూనియన్లు పరిధి పరదాలు కట్టడం, దళారి వ్యవస్థకు ఆజ్యం పోయడమేనని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు.శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి మహాసంస్థానం పరిసరాల్లో ఆటోలు రోడ్డుకు ఇరువైపుల ఎక్కడపడితే అక్కడ పెట్టడమే దీనికి చక్కటి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.పోనీ ఎంతో కొంత ఇచ్చి, యూనియన్ సభ్యత్వం తీసుకుని ఆటో తిప్పుకుందాం అనుకునేవారికి అది అందని ద్రాక్షగా మారింది. ఒక పక్క స్త్రీ శక్తి పథకంతో గడ్డుకాలం ఎదుర్కొంటున్న ఆటోవాలాలకు, ఈ పరిధులు పెద్ద సవాలుగా మారిందనే చెప్పాలి.శ్రీ పాద శ్రీ వల్లభ మహాసంస్థానం పరిసరాల్లో ఎక్కడపడితే అక్కడ ఆటోలు నిలుపుదల చెయ్యడం వల్ల నిత్యం అక్కడ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతూనే ఉంది.యూనియన్లు అందరి కోసం ఆలోచించాలి తప్ప, ఇలా కొందరి కోసమే ఆలోచించడం సబబు కాదని, పలువురు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం కలగ చేసుకుని, వృత్తిపరమైన స్వేచ్ఛ వాతావరణం అక్కడ నెలకొనేలా చూడాలని పలువురు కోరుకుంటున్నారు.

# పన్నులు వసూళ్లలో పురోగతి చూపిన పురపాలికలు

–పెడన తాడిగడప గుడివాడలకు ఏ గ్రేడ్‌లు



**పెడన,అక్టోబరు 1 (వార్తాప్రభ) :** ఎన్డీయే ప్రభుత్వం ఆస్తి పన్నులు, నీటి పన్నులతో పాటు డిమాండ్‌లో వృద్ధిరేటు పెంచడానికి కృషి చేసిన పురపాలక సంఘాలకు, కార్పొరేషన్లకు గ్రేడ్‌లు కేటాయిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 123 పురపాలక సంఘాలు, కార్పొరేషన్‌లకు మాత్రమే ఈ గ్రేడ్‌లు ఇవ్వడం విశేషం. ఉమ్మడి జిల్లాలో అంటే ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలో గ్రేడ్‌లను పరిశీలిస్తే కృష్ణాజిల్లాకు చెందిన మూడు పురపాలక సంఘాలకు ఏ గ్రేడ్ రావడం గమనార్హం. వైఎస్సార్ తాడిగడప పెడన గుడివాడ పురపాలక సంఘాలు ఆస్తి, నీటి పన్నుల్లో వృద్ధి రేటు మెరుగ్గా చూపించి ఏ గ్రేడ్ సాధించి అందరి మన్ననలు పొందుతున్నాయి.

**కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఆయా గ్రేడ్‌లు వచ్చాయంటే....** కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని పురపాలక సంఘాలు, కార్పొరేషన్లకు ఏ యే గ్రేడ్‌లు వచ్చాయంటే వైఎస్సార్ తాడిగడప, పెడన, గుడివాడ పురపాలక సంఘాలకు ఏ గ్రేడ్‌లు రాగా కృష్ణాజిల్లా ఉయ్యూరుకు బీ గ్రేడ్, మచిలీపట్నం కార్పొరేషన్‌కు డీ గ్రేడ్‌లు ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కార్పొరేషన్, కొండపల్లిలకు బీ గ్రేడ్, తిరువూరు నందిగామలకు సీ గ్రేడ్, జగ్గయ్యపేటకు డి గ్రేడ్‌లు కేటాయించారు.

**వృద్ధి రేటు పెంపుదల ఇలా....** ఆయా పురపాలక సంఘాల్లో ఆస్తిపన్ను, నీటి పన్ను, డిమాండ్‌ల వృద్ధి రేట్లను పరిశీలిస్తే తాడిగడపలో ఆస్తి పన్ను 51.79 శాతం పెరగ్గా నీటి ఛార్జీలు 34.06 శాతం పెరిగింది. డిమాండ్ 7.98 శాతంకు చేరింది. పెడన పురపాలక సంఘం విషయానికి వస్తే ఆస్తి పన్ను 35.84 శాతం, నీటి ఛార్జిలు 17.51, డిమాండ్ 4.61 శాతం పెరిగింది. గుడివాడ పురపాలక సంఘం ఆస్తి పన్ను 30.31 శాతం, నీటి ఛార్జీలు 15.37, డిమాండ్ 6.23 శాతంగా ఉంది. ఉయ్యూరు ఆస్తి పన్ను 39.75 శాతం, నీటి ఛార్జీలు 21.14 శాతం, డిమాండ్ 2.96 శాతం, విజయవాడ కార్పొరేషన్ ఆస్తి పన్ను 24.82, నీటి ఛార్జీలు 21.74, డిమాండ్1.16 శాతం వృద్ధి చూపింది. కొండపల్లి పురపాలక సంఘం 23.41, నీటి ఛార్జీలు నిల్, డిమాండ్ 7.85 సాధించింది. తిరువూరు ఆస్తిపన్ను 39.14, నీటి ఛార్జీలు 11.82, డిమాండ్ 2.60 వృద్ధిరేటు సాధించింది. నందిగామ పురపాలక సంఘం ఆస్తి పన్ను 33.12, నీటి ఛార్జీలు 10.84, డిమాండ్ 2.99 చూపగా జగ్గయ్యపేట పురపాలక సంఘం ఆస్తి పన్ను 28.53, నీటి ఛార్జీలు 6.92, డిమాండ్ 1.63 సాధించింది. మచిలీపట్నం కార్పొరేషన్ ఆస్తిపన్ను 23.73 శాతం, నీటి ఛార్జీలు 11.26, డిమాండ్ 2.73 శాతం వృద్ధి సాధించింది. సిబ్బంది కృషి వల్లే ఇది సాధ్యమైంది కటకం నాగకుమారి, మున్సిపల్ ఛైర్‌పర్సన్, పెడన సిబ్బంది పనితీరు బాగుంది. వారి కృషి వల్లే ఇది సాధ్యమైంది. గత ఏడాదిలో కూడా పన్నులు వసూళ్లలో పెడన పురపాలక సంఘం టాప్‌లోనే నిలిచింది. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా పన్నులు వసూళ్లలో సిబ్బంది బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆస్తిపన్ను, నీటి ఛార్జీలు డిమాండ్ పెంచడంలో కూడా సిబ్బంది ఆహర్నిశలు శ్రమిస్తూ పెడనకు పేరు తీసుకురావడం గర్వకారణంగా ఉంది.

## ఘనంగా నిర్వహించిన సత్యం బాబు జన్మదిన వేడుకలు...



**పెనుగంచిప్రోలు, అక్టోబరు 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాడిపునేని సత్యం బాబు జన్మదిన వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పడమర బజార్ అంబేద్కర్ డౌన్ సెంటర్ వద్ద శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ వారు నిర్వహిస్తున్న దేవి నవరాత్రుల మండపం వద్ద కేక్ ఏర్పాటు చేసి సత్యంబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మరియు వారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు...

